కర్నూలు | నంద్యాల
వార్త
30 డిసెంబర్ 2022 శుక్రవారం పేజీలు 4

# టిటిడి ఈవో ధర్మారెడ్డికి మాజీ కేంద్ర ఛీఫ్ ఎన్నికల కమీషనర్ పరామర్శ..





**జూపాడుబంగ్లా, డిసెంబర్29. ప్రభాతవార్త :** తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో ధర్మా రెడ్డిని మాజీ కేంద్ర ఛీఫ్ ఎన్నికల కమీషనర్ అరోరా గురువారం పరామర్శించారు.ఈ సందర్బంగా ఆయన చంద్రమౌళిరెడ్డి చిత్రప టానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదే విధంగా పుత్రశోకంతో వున్న ధర్మారెడ్డిని పలువురు ప్రముఖులు వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర రీజినల్ కోఆర్డినేటర్ బాలినేని శ్రీనివాసరెడ్డి, నంద్యాల ఎమ్మెల్యేలు శిల్పారవి కిషోర్‌రెడ్డి, విశాక్, ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారుడు అజయ్ కళ్లాంలు చంద్రమౌళి రెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి ధర్మారెడ్డిని ఓదార్చారు.అదే విధంగా ఏపి టూరిజమ్ కార్పోరేషన్ ఎండి కన్నబాబు, తెలంగాణ లా సెక్రటరీ నర్సింగ్ రావు, డిసిబి మాజీ చైర్మెన్ లక్కసాగరాం లక్ష్మిరెడ్డి, మాజీ మంత్రి శ్రీధర్‌బాబు, ఆర్‌టిసి చైర్మెన్ మల్లికార్జున రెడ్డిలు చంద్రమౌళిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిం చిన వారు ధర్మారెడ్డిని ఓదార్చి తమ ప్రగఢా సానుభూతి తెలిపారు. తెలంగాణ ఐఎస్ ఎండి నరసింహారెడ్డి, తెలంగాణ మున్సిపల్ డైరెక్టర్ డాక్టర్ సత్య నారాయణలు ధర్మారెడ్డిని పరామర్శించారు. జూపాడుబంగ్లా జెడ్పీటిసీ పోచా జగదీశ్వరరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డి,వైకాపా నాయకులు పోచా హేమ శేఖరరెడ్డి, తర్తూరు సర్పంచ్ నాగిరెడ్డి, ధర్మారెడ్డి తమ్ముడు నాగేశ్వ రరెడ్డిలు ఉన్నారు.

# విద్యార్థులకు ట్యాబ్‌లు..
## పంపిణి చేసిన ఎమ్మెల్యే శిల్పా

**- భావితరానికి అధునిక టెక్నాలజి అందుబాటులోకి తెచ్చేందుకు కృషి**

మహానంది, డిసెంబరు 29, ప్రభాతవార్తః మహానంది మండలం తిమ్మాపురం ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణి చేసిన శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి. గురువారం ఎమ్మెల్యే విద్యార్థుల ట్యాబ్‌ల పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తిమ్మాపురంలోని ఎపీ మోడల్‌స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణి చేశారు.ముందుగా ఎమ్మెల్యేకు ఎంఇఓ రామసుబ్బయ్య, ఆదర్శపాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మణరావు ఘనంగా స్వాగతం పలికారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేశచరిత్రలో ఏరాష్ట్రంలో లేనివిధంగా విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణి చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. పేద విద్యార్థులందరు ఇంగ్లీషుమీడియం చదువుకోవాలన్నదే ఆయన అశయమని ఇందుకు అనుగుణంగా విద్యారంగంలో అనేక మార్పులు తీసుకువచ్చి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేశారన్నారు. విద్యార్థులందరు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు వినియోగించుకొని ఉన్నత చదువులు చదువుకోవాలని అకాంక్షించారు. కోరమండల్ వారు పాఠశాలకు అందించిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. పాఠశాలకు వచ్చిన అధునిక ల్యాబ్‌ను ప్రారంభించి ల్యాబ్‌లో పరిసరాలు వాటివినియోగం గురించి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటిసి మహేశ్వర్‌రెడ్డి, తహాశీల్దార్ జనార్ధన్‌శెట్టి, ఎంపిడిఓ శివనాగజ్యోతి, పాఠశాల ఉపాధ్యాయులు, వెంకటేశ్వర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# కాలచక్రంలో 'కోవిడ్' నేర్పిన అనుభవాలు..!

- మారిన మనుషుల జీవనశైలి..
- నూతన మార్పులకు నాంది పలికిన కోవిడ్..
- వైరస్ రాకతో అలవాటైన కొత్త పోకడలు..
- సాంకేతికతలో అనూహ్య మార్పులు..
- కోవిడ్ తర్వాత కాలమంతా డిజిటల్ పాలసే..
- 2022 సంవత్సరం అవలోకనం..



"కాలచక్రంలో కోవిడ్ సృష్టించిన మహమ్మారి నుంచి మనుష్యులు అనుభవాల పాఠాలు నేర్చుకున్నారు.. ఒక్కసారిగా అనుకోని విపత్తు సంభవిస్తే ఎదురయ్యే పరిస్థితులను అవలోకనం చేసుకుంటున్నారు.. ఉమ్మడి కర్నూలు జిల్లాలో కోవిడ్ సృష్టించిన విలయం నుంచి ప్రజలు ఇప్పుడిప్పడే ఊపిరి పీల్చుకుంటున్నారు..అయినా కొన్ని కుటుంబాలు కోలుకోలేని సంక్షోభంలో కూరుకుపోయాయి.. ఆర్థికంగా, మానసికంగా ఎంతో వేదనకు గురయ్యారు.. అప్పటి వరకు ఎంతో సంతోషంగా ఉన్న కుటుంబాల్లో ఒక్కసారిగా విషాదఛాయలు కమ్ముకోవడం, వెలకట్టలేని విలువైన ప్రాణాలు పోయిన కుటుంబ సభ్యుల జ్ఞాపకాలను మననం చేసుకుంటూ నిట్టూర్పులు విడుస్తున్నారు.. కరోనాతో మానవ సమాజంలో ఎన్నో మార్పులకు బీజం వేసింది..సాంకేతికమైన మార్పులతో పాటు, ఆన్‌లైన్ వ్యాపారాలు మార్కెట్‌ను ముంచెత్తుతున్నాయి. కోవిడ్ తర్వాత కాలమంతా ఒక రకంగా డిజిటల్ యుగమేనని చెప్పవచ్చు"..

**కోసిగి, ప్రభాతవార్త :**

రెండేళ్ల కోవిడ్ సృష్టించిన విలయం నుంచి ఈ ఏడాది ప్రజలు కొంత ఊరట చెందారు.. ఎన్నో అనుభవ పాఠాలు మన కళ్లముందు సాక్షాత్కరించాయి.. 21వ శతాబ్దపు ఆరంభంలో మొదలైనా నత్తనడకన సాగిన అనేక మార్పులు కోవిడ్ తరువాత చాలా స్పష్టంగా వేగంగా మారాయి.. అలా 21ద శతాబ్ద రూతన మార్పులకు కోవిడ్ నాంది పలికింది.. ఎన్నాళ్ల నుంచో మనకు సరిపడవని, అలవాటు లేనివని పక్కన పెట్టేసిన ఎన్నో పోకడలను అలవరుచుకున్నాం.. ఆదాయాలు పెరగక పోయినా, వ్యయం పెరిగినా, అవసరమున్నా, లేకపోయినా, వాటినే అనుసరించాల్సి న అనివార్య పరిస్థితులు ఏర్పడ్డాయి.. కోవిడ్ కాలంలో జనజీవనం పూర్తిగా స్థంభించి నగరాలు, పట్టణాలు ఖాళీ అయ్యాయి.. ఉపాధి కోసం వేల కిలోమీటర్లు దాటి ప్రయాణించిన నగర పునరావాసులంతా సొంతూళ్లకు వెళ్లిపోయారు.. వీదిలో అందరూ కాకపోయినా కొంతమంది గ్రామాల్లోనే ఉపాధి మార్గాలు ఎంచుకున్నారు.. చిన్నచిన్న పెట్టుబడులతో సొంత వ్యాపారాలు చేసారు.. కాస్తో కూస్తో పోగు చేసుకున్న సంసదను వ్యాపారంలో పెట్టడం, ఇంటిల్లిపాది కష్టపడడం చూసాం.. కూరగాయలు పండించడం పౌల్ట్రీ ఫారాలు పెట్టడం, చిన్నచిన్న వ్యాపార పంటలు పండించడం చేసారు.. ఒకప్పుడు కుటీర పరిశ్రమల పేరుతో మహిళలు ఎక్కువగా కనిపించే ఈ రకం వ్యాపారాల్లో యువత ఎక్కువా కనిపిస్తున్నారు..

## ఆన్‌లైన్‌తో దెబ్బతిన్న విద్యా ప్రమాణాలు:


2లో

2020 పరీక్షల ముందే మూతపడిన స్కూళ్లు..కాలేజీలు ఈ ఏడాది మొదలయ్యాయి.. ఆన్‌లైన్ విధానం ముగిసి ఆఫ్‌లైన్ క్లాసులకు పిల్లలు హాజరయ్యారు.. కానీ రెండేళ్ల సుధీర్ఘ విరామంతో విద్యా ప్రమాణాలు దెబ్బతిని చదువులో వెనకబడ్డారు.. లాక్‌డౌన్ కాలంలో అనివార్యంగా అలవాటు చేసుకున్నన స్మార్ట్‌ఫోన్ వినియోగం నుంచి పిల్లలు ఇంకా బయట పడలేదు.. నగరాల్లో జీవనోపాధి చేసుకునే చిన్నా, చితక వేతన జీవుల కష్టాలు కోవిడ్ తరువాత మరింత రెట్టింపయ్యాయి.. ఆదాయం లేదు.. వ్యయం పెరిగింది..సంపాదించింది పిల్లలకు రెండుపూటలా పెట్టడానికే సరిపోని పరిస్థితుల్లో ప్రభుత్వ స్కూళ్లల్లో అడ్మిషన్లు పెరిగాయి.. ముఖ్యంగా ఒక బాబు, పాప ఉన్న కుటుంబాల్లో బాలికలు ప్రభుత్వ బడులకు వెళ్తున్నారు.. ఈ ఏడాది జరిగిన విందులు, వినోదాలు, పెళ్లీలు, సభలు, సమావేశాలు, విహార యాత్రల వంటివన్నీ కోవిడ్ ముందటి రోజులను గుర్తు చేసాయి.. ఒక్కొక్కటిగా ఆంక్షలు ఎత్తివేయడం మొదలైనప్పుడు అక్కడక్కడా కనిపించిన ఈ ధోరణి అర్నెళ్ల గడిచేసరికి పూర్తి స్థాయిలోకి మారింది..



## ప్రజల ఆశీస్సులతో..
# మరోసారి అధికారంలోకి వస్తాం..!

**: రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి**



**ప్యాపిలి డిసెంబరు29(ప్రభాతవార్త):** రాష్ట్ర ప్రజల ఆశీస్సులతో వైకాపా ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వస్తుందని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి అన్నారు. ప్యాపిలి జాతీయ రహదారి నుండి వెంగళాంపల్లె గ్రామం వరకు కోటి రూపాయలతో నిర్మిస్తున్న బిటిరోడ్డుకు గురువారం భూమి పూజ ను నిర్వహించారు. అనంతరం వైకాపా కార్యాల యంలో నాయకులు, ప్రజా ప్రతినిధుల సమావే శాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బుగ్గన మాట్లాడుతూ వైకాపా నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్‌లు, ఎమ్పీటిసిలు సైనికుల్లా క్రమశిక్షణతో ప్రజల కోసం పని చేయాలని, ప్రజలలో గౌరవం పెరిగిందని, వైకాపా కార్యకర్తలు ప్రజలను మోసం చేయడం లేదన్నారు. ప్రభుత్వ పధకాలను అర్హులైన వారి ఇళ్లకే నేరుగా వాలంటర్ల ద్వార అందిస్తున్నా మని, ఎటువంటి సంపాధనను ఆశించకుండ ప్రజల కోసం పని చేస్తూ ప్రజల దీవెనలను పోందుతున్నామని, ప్రజల ఆశీర్వాదంతో తిరిగి వైకాపా ప్రభుత్వం వస్తుందని తెలిపారు. 2014లో నియోజకవర్గాన్ని బడా నాయకులు ఏమి అభివృద్ది చేశారని, సిగ్గులేకుండ చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలను మభ్య పెట్టడం కోసం ఇదేమి కర్మ, బాదుడే బాదుడు అనే పేర్లతో ప్రజల వద్ద ఇష్టమొచ్చినట్లు ప్రచారాలు చేసుకుంటున్నారని ధ్వజమెత్తారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ది పనులను చూసి ఓర్వలేకనే టిడిపి నాయకులు వైకాపా ప్రభుత్వంపై బురద చల్లుతున్నారని విమర్శించారు. వైకాపా కార్యకర్తలు డబ్బుకోసం కాదు అభివృద్ధి కోసం పని చేయడం గర్వంగా ఉందన్నారు. ప్రజలలో లభించే గౌరవం వైకాపాకు మంచి పేరు రావడం సంతోషమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు కోన మురళీధర్‌రెడ్డి, జడ్పిటిసి బోరెడ్డి శ్రీరామ్‌రెడ్డి, శ్రీరాములు, మాజీ జడ్పిటసి దిలీప్‌చక్రవర్తి, రాజా నారాయణమూర్తి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ బోరెడ్డి పుల్లారెడ్డి, రాజా మురళి, సర్పంచ్ లక్ష్మిదేవి, ఉప సర్పంచ్ గడ్డం భువనేశ్వరరెడ్డి, బోరెడ్డి రాము, బోరెడ్డి క్రిష్ణారెడ్డి, ఎమ్పీడివో ఫజల్ రహిమాన్, ఏవో షేక్షావలి, ఆర్‌డబ్ల్యూఎస్ రవి, ప్రభాకర్‌రెడ్డి, ఏఈ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల వైఫల్యమే కందుకూరు సంఘటన..

**- టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి**



కోడుమూరు,డిసెంబర్ 29, (ప్రభాతవార్త) : పోలీసుల వైపల్యాలతోనే కందుకూరు సంఘటనలో 8 మంది టీడీపీ శ్రేణులు మృతి చెందారని టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి ఆరోపించారు. గురువారం స్థానిక గ్రామపం చాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో వైకాపా పాలనకు విసుగెత్తి పోయారని, దీంతో రాష్ట్రంలో పలుచోట్ల ప్రతిపక్ష నేత నారాచంద్రబాబు నాయుడు చేపట్టే సభలకు ప్రజలు లక్షలాధిగా తరలివస్తున్నారన్నారు. ఈ సభలపై పోలీసులు అధికార పక్షంకు ఒక తీరు ప్రతిపక్షానికి మరోతీరులా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కందుకూరు సభకు లక్షలాధి మంది తరలివస్తే ఆ సభకు కేవలం పోలీసులు 40 మంది సిబ్బందితో సభ నిర్వహణ చేశారని, వారి వైపల్యాల వల్లే నేడు టీడీపీకి చెందిన 8 మంది చనిపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురిచేసింద న్నారు. ఈ సంఘటనలో చనిపోయిన వారికి ఆయన ప్రగాఢసానుభూతిని వ్యక్తం చేశారు. ఆ కుటుంబాలకు టీడీపీ అండగా ఉంటుందన్నారు.ఈ సంఘటనపై వైకాపా పార్టీ రాజకీయం చేయడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో పోలీసుల పాలన వన్‌సైడ్‌గా సాగిస్తున్నారని, వైకాపా నేతలు, పోలీసులు కుమ్మక్కై ఎవరి వారు అక్రమ సంపాదనే ధ్యేయంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. దీంతో అంతటా భూకబ్జాలు, ఎర్రమట్టి మాఫియా,ఇసుక రవాణా,మట్కా, గుట్కా వ్యాపారాలు విచ్చలవిడిగా పెరిగి పోయావన్నారు. ఇలాంటి అసాంఘిక కార్యక్రమా లపై ఎక్కడా ఏ పోలీసు స్టేషన్లలో కేసులు నమోదు కావడం లేదని ఆరోపించారు. వారి డ్యూటీలు టీడీపీ వారిపై అక్రమ కేసులు నమోదు చేయడం, తమ కార్య క్రమాలను అడ్డుకోవడమే పనిగా పెట్టుకున్నార న్నారు. ఇలాంటి పాలనపై ప్రజలు ఈర్శ్యడించు కుంటున్నారని, వచ్చేది టీడీపీ ప్రభుత్వం రాబోతుందని ధీమావ్యక్తం చేశారు. తమ పార్టీ అధికారం రాగానే ఈ ప్రాంత రైతలుకు, ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ పరిష్కరిస్తామని కోట్ల సూర్య హామీచ్చారు.ఈ సమావేశంలో సర్పంచ్ భాగ్యరత్న, స్థానిక టీడీపీ శ్రేణులు సి.బి లత, కె.మధుసూదన రెడ్డి, కె.హేమాద్రిరెడ్డి,కె.యి రాంబాబు,గోపాల్ నాయుడు, ఆంద్రయ్య, ఇ.రవీంద్రగౌడ్, లక్ష్మయ్యశెట్టి, ఆదిశేషులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలూరు సీటు గెలిచి జగనన్నకు బహుమానంగా అందిస్తాం

**- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు**



**ఆలూరు,డిసెంబరు 29,ప్రభాతవార్త :** 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ఆలూరు సీటు గెలిచి ముఖ్యమంత్రి జగనన్నకు బహు మానంగా అందిస్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. గురువారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో దేవనకొండ,ఆస్పరి,ఆలూరు సచివాలయ కన్వీనర్లు,వాలంటరీలతో రెండో రోజు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి గుమ్మనూరు జయరాం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లా డుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి మూడున్నరేళ్ల సుపరిపాలనలో రాష్ట్రం స్వర్ణయుగంలా ఉందన్నారు. జగనన్న ప్రభుత్వంలో ఉండేది అందరు పాలకులు కాదు..సేవకులు మాత్రమే ఉన్నారన్నారు. సచివాలయ కన్వీనర్లు,వాలంటరీలు ప్రభు త్వాన్ని నడిపించే రథసారథులు అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల్లో చెప్పిన విధంగా సంక్షేమ పథకాలతో ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ముఖ్యమంత్రి సహకారంతో ఆలూరు నియోజకవర్గానికి సంక్షేమ పథకాల ద్వారా రూ.1050కోట్లు లబ్దిదారులకు ప్రభుత్వం అందించిందన్నారు. సిఎం జగన్ సహకారంతో నియోజకవర్గ అభివృద్ది కార్యక్రమాలు రూ.2వేలకోట్లతో పనులు జరుగుతున్నాయన్నారు. అలాగే పార్టీ కోసం నాయకులు,కార్యకర్తలు త్యాగం చేస్తే రాబోయే రోజుల్లో వారిని గుర్తించి మంచి స్థానంలో ఉంచే భాద్యత తనదేన న్నారు. త్వరలోనే పార్టీ ఆదేశాల మేరకు గృహసారథుల నియామకం చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో మంత్రి సోదరులు గుమ్మనూరు శ్రీనివాసులు, నారాయణస్వామి, జడ్‌పిటిసి రామకృష్ణ, ఎంపిపి కురువ శ్రీరాములు, మండల కన్వీనర్ వీరేష్,వైకాపా సీనియర్ నాయకులు చిన్న ఈరన్న,లుముంబా, వీరభద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీమఠం హుండీ ఆదాయం..
## రూ.3.30 కోట్లు

**మంత్రాలయం,డిసెంబర్ 29,ప్రభాతవార్త:** దక్షిణ భారతదేశంలో రెండవ తిరుపతిగా పేరుగాంచిన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో డిసెంబర్ నెలకు గాను రూ.3,30,20,636 హుండీ ఆదాయం వచ్చినట్లు శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు గురువారం విలేకరులకు తెలిపారు.34 రోజు లకు గాను ఈ హుండీ ఆదాయం వచ్చినట్లు చెప్పారు.ఇందులో బంగారం 0.095 గ్రాములు,వెండి 1.3 కెజీలు భక్తులు సమర్పించినట్లు వెల్లడించారు.ఈహుండీ ఆదాయాన్ని శ్రీమఠం బ్యాంకు ఖాతాలో జమ చేసినట్లు పేర్కొన్నారు.



# దేశంలో ఎక్కడనుంచైనా ఓటు వేయవచ్చు

**- జనవరి 16న అన్ని రాజకీయ పక్షాలతో సమావేశం**

నంద్యాల విద్య, డిసెంబరు 29, ప్రభాతవార్తః ఎన్నికల సమయంలో సుదూర ప్రాంతాల్లో ఓటర్లు ఉంటారు. వారు పనుల నిమిత్తం వివిధ ప్రాంతాలకు వలసవెళ్లిన వారికి ఈ మార్పు ఎంతో ఊరటనిచ్చిందని చెప్పవచ్చు. కేంద్ర ఎన్నికల సంఘం గురువారం నూతన ప్రతిపాదన తెచ్చి కీలక ప్రకటన చేసింది. ఎన్నికల సమయంలో ఓటర్లు తమ సొంత ఊరికి వెళ్లి ఓటువేయాల్సిన అవసరం లేదని ప్రకటించింది. దేశంలో ఎక్కడనుంచైనా ఓటు వేసే అవకాశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. అందుకు అనుగుణంగా రిమోట్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌కు సంబంధించిన నమూనాను రూపొందించారు. దీనిని జనవరి 16వ తేదిన అన్ని రాష్ట్రాల్లో, కేంద్రపాలిత ప్రాంతాల్లో, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రదర్శించనున్నారు. దీంతో పాటు అన్నిరాజకీయ సంఘాల నాయులతో కూడ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

# జగనన్న భూహక్కు, భూరక్ష రీసర్వే పనులు పూర్తిచేయాలి

**- భూపరిపాలనశాఖ రాష్ట్ర కార్యదర్శి విడియోకాన్ఫరెన్స్‌లో**



**నంద్యాల, డిసెంబరు 29, ప్రభాతవార్తః** జగనన్న భూహక్కు, భూ రక్ష పథకం కింద సమగ్ర రీసర్వే పనులు నిర్ణిత గడువులోగ పూర్తిచేయాలని భూ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి జి సాయిప్రసాద్ అన్ని జిల్లాల కలెక్టర్లను, జాయింట్ కలెక్టర్లను అదేశిం చారు. గురువారం విజయవాడలోని తన కార్యాలయం నుంచి విడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరు చాంబర్ నుంచి జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్, జాయింట్ కలెక్టరు టి నిశాంతి, జిల్లా రెవిన్యూ అధికారి పుల్లయ్య, లాయండ్ అండ్ సర్వే ఏడి హరికృష్ణలు పాల్గొనా న్నరు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న గ్రామాల్లో రీసర్వే పనులు నిర్దేశిత గడువులోగ పూర్తిచేసేందుకు ప్రతేయ్యక శ్రద్ద తీసుకోవాలన్నారు. రీసర్వేపూర్తి అయిన గ్రామాల్లో భూ హక్కు పత్రాల పంపిణికి చర్యలు తీసుకోవాలన్నారు. మ్యూటేషన్ దరఖాస్తుల సవరణ, లావాదేవిలు పూర్తి స్థాయి విచారణ చేయాలన్నారు. క్షేత్రస్థాయి లో సరేవ్యయర్లు పూరిఫికేషన్ అఫ్ ల్యాండ్ రికార్డులపై పక్కాగా విచారణ జరిపేలా చరయ్యలు తీసుకోవాలన్నారు. సమగ్ర రీసర్వేపై పూర్తిస్థాయి శిక్షణ ఇవ్వాలని ఎలాంటి తప్పులు దొరల్లకుండా త్వరితగతిన పనులు పూర్తిచేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కాలచక్రంలో 'కోవిడ్' నేర్పిన అనుభవాలు..

(తరువాయి)

**సాంకేతిక రంగంలో విప్లవాత్మక మార్పులు:**
కోవిడ్ తరువాత సాంకేతికత రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి.. ఆన్‌లైన్ విద్యా విధానం ప్రారంభినప్పుడు అందరికీ అందుబాటులోకి రాలేదు.. పేద విద్యార్థులు విద్యకు దూరమయ్యారు.. కానీ ఎప్పుడు స్కూళ్ల తెరుచుకుంటాయో. ఆంక్షలు ఎప్పుడు ఎత్తివేస్తారో తెలియని అయోమయంలో అప్పులు చేసి మరీ స్మార్ట్‌ఫోన్లు కొన్నారు.. అప్పటి వరకు పిల్లలకు ఫోను దూరంగా ఉంచిన తల్లిదండ్రులు తప్పని సరిగా ఇవ్వాల్సి వచ్చింది.. ఇప్పుడు ఆఫ్‌లైన్ వచ్చినా స్మార్ట్‌ఫోన్‌కు అలవాటుపడిన పిల్లలు ఫోన్లకు అతుక్కుపోతున్నారు.. రకరకాల వీడియో గేమ్స్, అడల్ట్ కంటెంట్‌కు అలవాటుపడ్డారు.. తీవ్ర మానసిక ఒత్తిడికి పిల్లల ఆరోగ్యం దెబ్బతింటోంది.. ఉద్యోగస్తులు, మధ్య తరగతి కుటుంబాల్లో కనిపించే స్మార్ట్‌ఫోను ఇప్పుడు పేద కుటుంబాల్లోనూ కనిపిస్తోంది.. అప్పులు చేసి మరీ వేల రూపాయలు పెట్టి ఫోన్లు కొంటున్నారు.. క్లాసురూంలో అర్థం కానీ విషయాలు ఆన్‌లైన్‌లో చూసుకోవచ్చన్న అభిప్రాయం విద్యార్థుల్లో వ్యక్తమవుతోంది.. మారుమూల గ్రామం నుంచైనా ప్రపంచంలో ఎక్కడెక్కడి పోకడలు అర్థం చేసుకోవచ్చన్న వాదనలు సాధారణంగా జనంలో బలంగా వినపడతున్నాయి..

**ఆన్‌లైన్ వ్యాపారానికి దగ్గరైన ప్రజలు:**
కోవిడ్ కాలంలో ప్రత్యక్ష వ్యాపార కేంద్రాలన్నీ మూతపడడంతో ఆన్‌లైన్ వ్యాసారం జోరందుకుంది.. ముందుగా మందులు, ఇంజక్షన్లు, నిత్యవసరాలతో ఆన్‌లైన్ వ్యాపారానికి అందరూ దగ్గరయ్యారు.. ఆ తరువాత కూడా ఏ చిన్న వస్తువు కావాలన్నా ఆన్‌లైన్‌లోనే తెప్పించుకుంటున్నారు..షాపుకు వెళ్లే తీరిక లేక కాదు.. కోవిడ్ కాలంలో అలవాటైన విధానం నుంచి బయటపడలేకపోవడం. కోవిడ్ తరువాత కాలాన్ని డిజిటల్ యుగంగా పరిగణించాలి..శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఎంత అభివృద్ధి సాధించినా దేశ జనాభా డిజిటల్‌కు మారాలంటే చాలా ఏళ్లు పడుతుందన్న అంచనా ఉండేది.. కరోనా తరువాత ఆ అంచనా తప్పింది..చిన్నచిన్న దుకాణాల దగ్గర నుంచి తోపుడు బండి మీద వ్యాపారం చేసుకునేవాళ్లు కూడా డిజిటల వేదికగా వ్యాపార లావాదేవీలు కొనసాగిస్తున్నారు.. కోవిడ్ సమయంలో అనివార్యంగా అలవాటు చేసుకున్న విధానాన్నే ఇప్పటికీ కొనసాగిస్తున్నారు.. పదుల రూపాయల నుండి లక్షల వరకు అన్ని లావాదేవీలు డిజిటల్‌గానే సాగుతున్నాయి..

**జూమ్ సమావేశాలక శ్రీకారం:**
కోవిడ్ సమయంలో మనం చూసిన ఇంకో మార్పు ఆన్‌లైన్ మీటింగ్‌లు, ఇంట్లోనే కూర్చొని ఎక్కడెక్కడి వారితోనో జూమ్‌లో సమావేశం కావడం అలవాటైంది.. సాధారణ జనజీవనం ప్రారంభమైనా ఇప్పటికి జూమ్ సమావేశాలు జరుగుతున్నాయి.. పాఠాల్లోనే కాదు, ప్రయాణాల్లోనూ ఆన్‌లైన్ వాడకం పెరిగింది.. మునుపెన్నడూ లేనన్ని ఆన్‌లైన్ ట్రావెల్ బుకింగ్‌లు ఈ మధ్యకాలంలో పెరిగాయి.. ఆన్‌లైన్ విధానం ఇప్పుడు ప్రతి ఒక్కరి అత్యవసర వినియోగంగా మారింది..రక్షణ శాఖలో నేరస్థులను పట్టుకోవాలన్నా, మిస్సింగ్ కేసులు ఛేదించాలన్నా స్మార్ట్‌ఫోన్ల ద్వారా సులభంగా కనిపెట్టవచ్చని ఎన్నో సందర్భాల్లో రుజువైంది.. మొతంగా చూసుకుంటే కోవిడ్ కాలంలో మనకు ఎన్నో చేదు జ్ఞాపకాలు ఎదురయ్యాయని చెప్పవచ్చు..

**ప్రజల జీవనయానంలో పెనుమార్పులు:**
కోవిడ్ తరువాత ప్రజల జీవన యానంలో పెనుమార్పులు వచ్చాయి.. మార్పు ప్రతిదీ మంచిదే అయితే, ఈ మార్పు సామాన్యుల కన్నా పెట్టుబడిదారులకు ఎక్కువగా మేలు చేయటమే గమనార్హమైన సంగతి.. టెక్నాలజీ ఎంతగా అభివృద్ధి చెందిందో మనమంతా చూస్తునే ఉన్నాం. కళ్లముందే ఎన్నో సరికొత్త ఆవిష్కరణలు చోటుచేసుకుంటున్నాయి.. ఆశ్చర్యచకితుల్ని చేసే వింత అనుభవాల్ని మనుషులకు అందిస్తోంది.. ఈ సాంకేతిక పరిజ్ఞానం మన దేశంలోనే మొట్టమొదటిసారి ఆలీపోర్ జంతుప్రదర్శనశాల, బెంగాలీ సఫారీ పార్కులో హ్యాలోగ్రాఫిక్ యానిమేషన్‌తో ఏర్పాటు చేసిన వర్చ్యువల్ రియాలిటీ యానిమల్ పార్కు గురించి మనం వినే ఉంటాం. అలాగే ఇంగ్లాండ్‌లోని పూబర్న్ సఫారీ పార్కు.. ఇలా 4డి టెక్నాలజీతో మనుషులు దూరం నుంచే చూసే జంతువులు మన ఒడిలో ఉన్నట్లు చేసే పనితం అందుబాటులోకి వచ్చింది.

## ఆర్థిక సమస్యల పరిష్కారానికి ఉద్యమాలే శరణ్యం

**నంద్యాల విద్య, డిసెంబరు 29, ప్రభాతవార్త:** గత నాలుగు సంవత్సరాలుగా ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లకు ఏ ఒక్క ఆర్థిక సమస్య పరిష్కారం కాకపోగ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఉద్యోగ సంఘాల నాయకులు వారి స్వప్రయోజనాలు పక్కన పెట్టి ఉద్యోగుల ప్రయోజనాల కొరకై ఐక్యపోరాటాలకు సిద్ధం కావాలని ఎస్టీయు రాష్ట్ర సహాధ్యక్షులు చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు గోపాలకృష్ణ, రాష్ట్ర సాంకేతిక కమిటీ కన్వీనర్ నాగేంద్రకుమార్‌లు పేర్కొన్నారు. ఎస్టీయు భవన్‌లో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి అజాంబేగ్, మౌలాలిల అధ్యక్షతన జిల్లాలో నూతనంగా రూపొందించిన 2023 క్యాలెండర్ అవిష్కరణ కార్యక్రమం జరిగింది. పాణ్యం, మహానంది ఎంఇఓలు కోటయ్య, రామసుబ్బయ్యలు క్యాలెండర్‌ను అవిష్కరించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆర్థిక సమస్యలు పరిష్కారానికి ఉద్యమబాటే శరణ్యమని రాష్ట్రస్థాయిలో జేఏసి ఏర్పాటు కావాలని కోరారు. ఉపాధ్యాయ బదిలీలకు అడుగడుగునా ప్రభుత్వం అవాంతరాలు కల్పిస్తుందన్నారు. సంఘాల నాయకులను సమావేశ పరిచి స్పష్టమైన మార్గదర్శకాలను విడుదల చేసి సకాలంలో బదిలీలు నిర్వహించాలని కోరారు. ఈప్రభుత్వం ఇప్పటి వరకు ఒక్క కరువుభత్యం కూడ విడుదల చేయలేదని జనవరి నాటికి కరువుభత్యం విడుదల చేస్తామని సంఘాల నాయకులతో ప్రకటనలు చేయిస్తున్నారని పేర్కొన్నారు. జనవరిలో కరువుభత్యాలు విడుదల చేయకపోతే ఉద్యోగ, ఉపాధ్యాయులతోకలిసి భారీ ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పాఠశాలలకు నిధులు వెంటనే విడుదల చేయాలని తరగతి ఒక ఉపాధ్యాయున్ని నియమించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అమీర్, హెచ్ఎం తిరుపతయ్య, శ్రీనివాసరావు, రంగస్వామి, గురునాథ్, సోమయ్య, మల్లేశ్వరుడు, పుల్లయ్య, లగిశెట్టి సుబ్బయ్య,లగిశెట్టి చంద్రశేఖర్‌తో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బహిరంగ సభలో టీడీపీ కార్యకర్తల మృతి విచారకరం

**పత్తికొండ,డిసెంబర్29,ప్రభాతవార్త:** టీడీపీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కందుకూరులో నిర్వహించిన బహిరంగ సభలో జరిగిన తొక్కిసలాటలో టీడీపీ కార్యకర్తలు మృతి చెందడం బాధాకరమని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు సాంబశివారెడ్డి,బీసీసెల్ జిల్లా నాయకులు రామానాయుడు,కనకదిన్నె శ్రీనివాస్‌గౌడ్,మాజీ సర్పంచ్ తిప్పన్న,టీడీపీ మండల కన్వీనర్ సంజప్ప,సింగం శ్రీనివాసులు పేర్కొన్నారు.గురువారం వారు పత్తికొండ టీడీపీ కార్యాలయంలో మృతి చెందిన టీడీపీ కార్యకర్తలకు శ్రద్ధంజలి తెలియజేశారు.మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కందుకూరులో నిర్వహించిన బహిరంగ సభలో జరిగిన తొక్కిసలాట పోలీస్ వ్యవస్థ ఘోరంగా విఫలం చెందిందన్నారు.ఈ తొక్కిసలాట పోలీసుల నిర్లక్ష్యం వల్లనే ఇలాంటి సంఘటనలు చోటు చేసుకున్నయన్నారు.ఒక ప్రతిపక్ష నాయకుడికి పోలీస్ భద్రతను కల్పించడంలో కుట్ర పన్నుతున్నారని వారు ఆరోపించారు.చంద్రబాబు నాయుడు ప్రజల్లోకి వస్తుండడంతో రాష్ట్ర ప్రభుత్వం ఆయన పోలీస్ భద్రత కల్పించలేకపోతుందన్నారు.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని వారన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఆంజనేయులు,మీరా హుస్సేన్,మాజీ మండల కన్వీనర్ లింగం విజయ్‌మోహన్‌రెడ్డి,పరమేష్,సంజప్ప,రామాంజనేయులు,శ్రీరాములు,తిరుపాల్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లిళ్లు శుభకార్యాలయాలు జరిగే చోట డంప్ యార్డ్

**గడివేముల, డిశంబర్29, ప్రభాతవార్త ;** సంప్రదాయ బద్ధంగా జరిగే పెళ్లిళ్లు, శుభకార్యాలు నిర్వహిస్తూ పెళ్లి వధూవరులను ఊరేగింపుగా తీసుకెళ్తూ అలాంటి కార్యక్రమాలు నిర్వహించే ప్రాంతంలో డంప్ యార్డ్ నిర్మాణాన్ని తలపెట్టడం ఇదేమి కర్మండి అంటూ సున్నంపల్లి గ్రామ ప్రజలకు మద్దతుగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవనూరు గ్రామానికి మకర గ్రామమైన సున్నంపల్లి గ్రామ పరిధిలోని బ్రిడ్జి వద్ద చెత్తను సేకరించి నిల్వ చేసే డంపు యార్డును అధికారులు చేస్తున్న ప్రయత్నానికి తాము వ్యతిరేకిస్తున్నామన్నారు. ఆ ప్రాంతంలో మొదటి నుంచి శుభకార్యాలు నిర్వహిస్తారన్నారు. అలాగే గ్రామం ఆ ప్రాంతానికి అతి సమీపంలో ఉందని, డంపు నిర్మాణం చేపడితే భవిష్యత్‌లో కాలుష్యాన్ని ఆపేదెవరని ప్రశ్నించారు. ఇప్పటికే కరోనా మహమ్మారి మరోసారి విజృంభిస్తుందని ఆందోధనలతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో అధికారులు ఇలాంటి నిర్ణయం తీసుకోవడం పద్ధతి కాదన్నారు. అక్కడి నుంచి డంపు మరో ప్రాంతంలో ఏర్పాటుకు అధికారులు నిర్ణయం తీసుకోవాలని, లేదంటే దీనిపై భవిష్యత్‌లోతామంతా ప్రజా మద్దతుతో ఆందోళన కార్యక్రమం చేపడతామన్నారు. అనంతరం తహసీల్దార్ సిరాజుద్దీన్‌కు వినతి పత్రం అందజేశారు.జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేశ్వర్లు, మండల సంఘం నాయకులు ఓబులేష్, నాగరాజు, మద్దిలేటి, నాగేంద్రుడు, పుల్లయ్య, మహేష , ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ ఉత్తమమైనది...

**మిడుతూరు, డిశంబర్29, ప్రభాతవార్త ;** మానవ జీవిత కాలంలో వారి భవిష్యత్ నిర్ణయించేది విద్యార్థి దశని, అది ఎంతో ఉత్తమమైనదని తహసీల్దార్ సిరాజుద్దీన్, ఎంఈఓ మౌలాలి అన్నారు. స్థానిక జెడ్పీ పాఠశాలలో రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మండలానికి చెందిన 533 మంది విద్యార్లుకు, ఉపాధ్యాయులకు ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థులకు మెరుగైన అధునాతన నాణ్యమైన విద్యను అందించే సంకల్పంతో చేపట్టిన మొదటి అడుగు ట్యాబ్‌ల పంపిణీ చేయడం జరిగిందన్నారు. వీటివల్ల ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను విద్యార్థులు మరోసారి వినే అవకాశం ఉందన్నారు. విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని, ఇక్కడి నుంచి ఒక లక్ష్యంతో ముందుకెళ్తే ఉన్నత శిఖరాలు అందుకోవచ్చన్నారు. ముఖ్యంగా విద్యార్థులకు ఏకాగ్రత క్రమశిక్షణ అవసరమని, ప్రతిఒక్కరూ అది అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెంకటేశ్వరమ్మ, ఎంపీడీఓ జీఎంఎస్‌రెడ్డి, ఉప సర్పంచ్ తువాలోకేశ్వర్‌రెడ్డి, ఇన్‌చార్జి హెచ్ఎం మూర్తి, ఉపాధ్యాయులు రవీంద్రనాథ్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, రికార్డు అసిస్టెంట్ శ్రీనివాసులు, ఆయా పాఠశాలల నుంచి వచ్చిన హెచ్ఎంలు పాల్గొన్నారు.

## వాహనాల వేలం ద్వారా రూ.6.90లక్షల ఆదాయం

**– సెబ్ సీఐ సుభాషిణి**

**బనగానపల్లె,డిసెంబర్29,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని ఎన్‌ఫోర్స్‌మెంట్ స్టేషన్ పరిధిలో గురువారం వాహనాల వేలాలు సెబ్ సీఐ సుభాషిణి ఆధ్వర్యంలో నిర్వహించారు.మొత్తం 58వాహనాలకు గాను 56వాహనాలు వేలం వేశారు.ఈ వాహనాల విలువ రూ.4,95,100లుగా నిర్ణయించగా రూ.6,90,200ల మొత్తానికి ఔత్సాహికులు వేలం వేసినట్లు సెబ్ సీఐ పేర్కొన్నారు.ఈ మొత్తానికి వేలంపాటదారుల నుండి జీఎస్టీ కూడా వసూళ్ల చేసినట్లు తెలిపారు.నంద్యాల ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ శ్రీధర్‌రావు ఆదేశాల మేరకు తాము ఈ వేలాలు నిర్వహించినట్లు సెబ్ సీఐ సుభాషిణి తెలిపారు.

## బాల్‌బ్యాడ్మింటన్ పోటీల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**బనగానపల్లె,డిసెంబర్29,ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా స్థానిక సిల్వర్ జూబ్లీ కళాశాలలో రాయలసీమ విశ్వవిద్యాలయం వారు అంతర్ కళాశాలలు బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించడం జరిగింది.బుధవారం ఫైన్ మ్యాచ్ బనగానపల్లెలోని కేజీఆర్ కళాశాల మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల మధ్య పోటీ హోరాహోరీగా సాగింది.ఈ పోటీల్లో కేజీఆర్ డిగ్రీకళాశాల జట్టు పై బనగానపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాల జట్టు విన్నర్‌గా నిలిచింది.కళాశాల ఇన్‌చార్జ్ డాక్టర్ సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ బాగా కష్టపడి ఇలాంటి విజయాలు మరెన్నో సాధించి భవిష్యత్‌తో క్రీడల పరంగా మంచి ఉద్యోగాలు సాధించాలని కోరారు.కళాశాల ఫిజికల్ డైరెక్టర్ విజయ్‌కుమారి మాట్లాడుతూ 2022-23 సంవవత్సరానికిగాను రాయలసీమ విశ్వవిద్యాలయం వారు నిర్వహించిన పోటీలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు టేబుల్ టెన్నిస్,బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో విజేతలుగా నిలిచారని అథ్లెటిక్స్‌లో షాట్‌పుట్‌లో రెండవ స్థానంలో నిలిచారని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వసుంధర,కోచ్ సయ్యద్ హుస్సేన్,కళాశాల అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యకర్తల మృతికి సంతాపం

**బేతంచెర్ల,డిసెంబర్29,ప్రభాతవార్త:**
నెల్లూరు జిల్లాలోని కందుకూరులో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సభలో చోటుచేసుకున్న దుర్ఘటనలో మృతి చెందిన టీడీపీ కార్యకర్తలకు బేతంచెర్ల మండల టీడీపీ శ్రేణులు గురువారం సంతాపం వ్యక్తం చేశారు.స్థానిక పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా టీడీపీ మండల కన్వీనర్ యల్ల నాగయ్య,పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరిలు మాట్లాడుతూ టీడీపీ పార్టీ పట్ల అంకితభావంతో పనిచేసే కార్యకర్తలు ప్రమాదవశాత్తూ మృతి చెందడం పార్టీకి తీరనిలోటని వారన్నారు.వారి కుటుంబానికి పార్టీ అధిష్ఠానంతోపాటు నాయకులు,కార్యకర్తలు సైతం అండగా ఉంటామని ముందుకు వచ్చి రూ.25లక్షల చొప్పున ఒక్కొక్క కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు.ఏది ఏమైనా ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా ఉండాలని కోరుకుంటున్నామని వారన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఉన్నం చంద్రశేఖర్,ఉన్నం సుధాకర్,పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కరోనా పట్ల అప్రమత్తంగా ఉండాలి

**– పీహెచ్‌సీ వైద్యాధికారి జబీనా**

**గడివేముల, డిశంబర్29, ప్రభాతవార్త ;** కరోనా ఫోర్త్ వేవ్ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సూచనలు, ఆదేశాల మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యురాలు జబీనా అన్నారు. గురువారం నాడు స్థానిక పీహెచ్‌సీలో కరోనా టెస్టులు నిర్వహించామన్నారు. మండల వైద్యురాలు జబీనా మాట్లాడుతూ జ్వరం, దగ్గు, జలుబు తదితర లక్షణాలను ఆదిలోనే గుర్తించి వైరస్ వ్యాప్తికి అడ్డుకట్ట వేయవచ్చున్నరు. కరోనా అనుమానిత లక్షణాలు ఉంటే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్దకు వెళ్లి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ప్రతిఒక్కరు తప్పకుండా మాస్కులు ధరించాలన్నారు. ప్రతిఒక్కరు తప్పకుండా శానిటైజర్ వినియోగంతో పాటు భౌతికదూరం పాటిస్తూ కరోనా బారిన పడకుండా ఉండాలని సూచించారు. కరోనా విషయంలో నిర్లక్ష్యం తగదన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## నూతనసంవత్సర వేడుకల్లో మద్యం మాని ప్రాణాలు కాపాడుకోండి

**– అంతగా ఖర్చు చేయాలనుకుంటే అనాథలకు,అభాగ్యులకు అన్నదానం పెట్టండి..**

**వెల్దుర్తి,డిసెంబర్29,ప్రభాతవార్త :** నూతనసంవత్సర వేడుకల్లో మద్యం మాని ప్రాణాలు కాపాడుకోండని అని హెల్పింగ్‌హ్యాండ్స్ యూత్ సర్వీస్ సొసైటీ అధ్యక్షులు వి.యం హరిసింహనాయుడు యువతకు సూచించారు.స్థానిక సొసైటీ కార్యాలయంలో ఆయన గురువారం మాట్లాడుతూ సమాజంలో నేటి యువత రానున్న నూతనసంవత్సర వేడుకల్లో మద్యం తాగి ఊగేకంటే ప్రేమ అనురాగాలు,అప్యాయతల మధ్య కుటుంబసభ్యులతో కలిసి మిఠాయిలు పంచుకోవాలని ఆయన కోరారు.ప్రతి ఏడాది చివర డిసెంబర్31న నూతనసంవత్సర వేడుకల పేరున మద్యం మత్తులో చిందులు వేయడం భారతీయ సంస్కృతి కాదన్నారు.అదేవిధంగా మద్యం మత్తులోనే వాహనాలు నడిపి రోడ్డుప్రమాదాల్లో రాష్ట్రవ్యాప్తంగా చాలా మంది ఇదే వేడుకల్లోనే చనిపోవడం చూస్తూనే ఉన్నామన్నారు.అయితే అలా కాకుండా అమ్మనాన్నల దీవెనలతో నూతనసంవత్సర వేడుకలు జరుపుకోవాలని కోరారు.నూతనసంవత్సర వేడుకలు మన కుటుంబాల్లో కొత్తపండుగ తీసుకురావాలి కాని విషాదం కాకూడదన్నారు.కుటుంబసభ్యులను అనాథలుగా చేయవద్దన్నారు.ఇంటి నుంచి బయటకు వచ్చేసమయంలో మీ పిల్లలు చిన్నారి చేతులతో త్వరగా ఇంటికా రా నాన్న అనడం,మీ భార్య త్వరగా ఇంటికి రండి అని చెప్పడం మీరు మరచిపోవద్దన్నారు.మిమ్మల్ని ఇంతకాలం పెద్దచేసి మీకు జీవితాన్నిచ్చిన అమ్మనాన్నలను మరువవద్దన్నారు.వారు మీ కోసం ఎదురుచూస్తుంటారని గుర్తుచేసుకోవాలన్నారు.ఒక్కసారి మంచి మనసుతో ఆలోచించాలన్నారు.అంతగా ఖర్చు పెట్టాలి అనుకుంటే అనాథలకు,నిరుపేదలకు అన్నదానం చేయాలన్నారు.వారికి చేయూతను అందించాలన్నారు.కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు అల్లబకాష్,గోపినాథ్‌నాయుడు,న్యాయవాది షేక్షావలి,సినీనటుడు దివాన్‌వలి,ఈశ్వరయ్య, రాముడు,మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అల్లుగుండు ఖాదర్‌వలి తాత దర్గాలో అన్నదానం

**వెల్దుర్తి,డిసెంబర్29,ప్రభాతవార్త :** మండలంలోని అల్లుగుండు గ్రామంలో గల ఖాదర్‌వలి తాత దర్గాలో గురువారం పీఠాధిపతి ఖాదర్‌బాష ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.భక్తులు తమ మొక్కులను తీర్చుకున్నారు.దర్గాలో గుమ్మజ్ పూలు,చాదర్‌తో అలంకరించారు.అనంతరం భక్తులందరికి అన్నదానం ఏర్పాటుచేశారు.ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు చిలిపిక్రిష్ణ,కృష్ణంరాజు,పసుల ఎల్లప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సారావిక్రేతలకు కౌన్సెలింగ్

**వెల్దుర్తి,డిసెంబర్29,ప్రభాతవార్త :** మండలంలోని సారావిక్రేతలకు గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి కౌన్సెలింగ్ ఇచ్చారు.అసాంఘిక కార్యకలాపాల జోలికి ఎవరు వెళ్లిన వదిలే ప్రసక్తే లేదన్నారు.వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.మట్కా,పేకాట,నాటుసారా,బెల్టుషాపు వంటి వాటి నిర్వహణ లేకుండా పోలీసులకు ప్రజలు సహకరించాలన్నారు.ఎవరైన కాదని ఉల్లంఘిస్తే కటకటాలపాలు కాక తప్పదన్నారు.

## బాలతిమ్మారెడ్డికి నివాళులర్పించిన ఎన్‌ఎండీ ఫరూక్

**బనగానపల్లెరూరల్,డిసెంబర్29,ప్రభాతవార్త:** బనగానపల్లె నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి సోదరుడు కీ.శే.బీసీ బాలతిమ్మారెడ్డి ఇటీవలే మృతి చెందిన విషయం తెలిసిందే.ఈ మేరకు మాజీ మంత్రి ఎన్.ఎం.డీ.ఫరూక్ గురువారం బీసీ నివాసానికి చేరుకుని కీ.శే.బీసీ బాలతిమ్మారెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎన్‌ఎండీ ఫరూక్ మాట్లాడుతూ బీసీ బాలతిమ్మారెడ్డి బనగానపల్లె నియోజకవర్గంలో టీడీపీ బలోపేతానికి,2014 ఎన్నికల్లో తన సోదరుడు బీసీ జనార్ధన్‌రెడ్డి గెలుపుకు ఎంతో కృషి చేశారని ఆయన పేర్కొన్నారు.బాలతిమ్మారెడ్డి మృతి చాలా బాధాకరమని ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని కోరుకుంటున్నానన్నారు.అనంతరం బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి,రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ ఛైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి,బనగానపల్లె మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి,బాలతిమ్మారెడ్డి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ముస్లిం మైనార్టీ ప్రధాన కార్యదర్శి అత్తార్ జాహీద్ హుస్సేన్,పట్టన ఉపసర్పంచ్ బురాహనుద్దీన్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థుల భవిష్యత్‌కు సీఎం కృషి

**– గడివేముల జెడ్పీటీసీ ఆర్‌బి చంద్రశేఖర్‌రెడ్డి**

**గడివేముల, డిశంబర్29, ప్రభాతవార్త ;** రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పుల కోసం సంస్కరణలు, సంక్షేమ పథకాల అమలు చేస్తున్నారని గడిఏవముల జెడ్పీటీసీ సభ్యులు ఆర్.బి.చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. గురువారంనాడు గడివేములలోని స్థానిక ఏపీ మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు నాణ్యమైన విద్య కోసం బైజూస్ పాఠాలతో కూడిన ట్యాబ్‌లను 8వ తరగతి విద్యార్థులకు, వారికి బోధించే ఉపాధ్యాయులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ విద్యార్థులందరూ లక్షాల మేరకు చదువుకుని ఉన్నత స్థితికి చేరుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకుని బంగారుబాట వేసుకోవాలన్నారు. విద్యార్థుల భవిష్యత్ దృష్టిలో ఉంచుకుని సీఎం విద్యార్థులకు ఉపయోగకరమైన జగనన్న విద్యాకానుక, జగనన్న గోరుముద్ద, నాడు-నేడు అమ్మఒడి లాంటి పథకాలను ప్రవేశపెట్టారన్నారు. అనంతరం ఎంఈఓ రామకృష్ణుడు మాట్లాడుతూ కరోనా కాలంలో ప్రభుత్వ పాఠశలలో చదువుతున్న గ్రామీణ విద్యార్థులు విద్యపరంగా చాలా నష్టపోయారన్నారు. అలాంటి విపత్తులొచ్చే సందర్భంలో విద్యార్థులతు నష్టపోరాదని, విద్యార్థులకు ఉచిత ట్యాబ్‌లను అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నాగమద్దమ్మ, ఎంపీడీఓ అబ్దుల్కఆలిక్, ఎంఈఓ రామకృష్ణుడు, తహసీల్దార్ శ్రీనివాసులు, ఉప సర్పంచ్ బాల చిన్ని, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శైలజ, బొల్లవరం భూపాల్‌రెడ్డి, దుర్వేశి రమేష్, గని ప్రతాపరెడ్డి, అన్ని పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జగనన్న బైజూస్ ట్యాబ్‌ల పంపిణీ

**గడివేముల, డిశంబర్29, ప్రభాతవార్త ;** మండలంలోని గని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారంనాడు జగనన్న ఉచిత యాప్స్ పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్ష వహించిన హెచ్ఎం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ట్యాబ్‌లు సక్రమంగా ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తులసమ్మ, ఆనందరెడ్డి, పాఠశాల కమిటీ అధ్యక్షుడు వెంకటరమణ, ఎంపీపీ నాగమద్దమ్మ, సాయిబాబారెడ్డి, టీచర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## నందవరం శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

**బనగానపల్లె,డిసెంబర్29,ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందవరంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయ 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,ఆలయ ఈవో వివిఎల్ఎన్ రామానుజన్‌తో కలిసి ఆవిష్కరించారు.ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పట్టణంలోని తమ నివాసం వద్ద ఆలయ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.అదే విధంగా నియోజకవర్గంలోని ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ ఛైర్మన్ పిఆర్ వెంకటేశ్వరరెడ్డి,పాలక మండలి మాజీ సభ్యులు పి.దశరథరామిరెడ్డి,వైసీపీ నేతలు బండి బ్రహ్మానందరెడ్డి,బుర్ర వెంకటేశ్వర్లు,యాగంటిపల్లె ఈడిగ సుబ్బరాయుడు,పుల్లారెడ్డి,పసుపల రామేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హొళగుందలో బంద్ విజయవంతం

**హొళగుంద,డిసెంబరు 29,ప్రభాతవార్త :** టిఎన్‌ఎస్ఎఫ్ జిల్లా కమిటీ పిలుపుమేరకు గురువారం హొళగుంద మండలంలో చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైనట్లు టిఎన్‌ఎస్ఎఫ్ మండల అధ్యక్షులు నాగరాజు,మండల సహాయ కార్యదర్శి సురేష్‌శెట్టిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తూ సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. విద్యావ్యవస్థ నిర్వీర్యంపై రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ వైకరిపై వ్యతిరేక నిర్ణయాలు తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే జీఓ నంబర్ 77ను రద్దు చేసి పిజీ విద్యార్థులందరికి ఫీజురీయింబర్స్‌మెంట్ వర్తింపచేయాలని, ఎయిడెడ్ విద్యావ్యవస్థను పునప్రారంభించి పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలన్నారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌ఎస్ఎఫ్ మండల నాయకులు అమీర్, శ్రీహరిస్వామి, హెబ్బటం తేజ,మల్లికార్జున,స్వామి,వందవాగిలి శీను పాల్గొన్నారు.

## ఆధార్‌తో లింక్‌అప్ చేయించుకోవాలి

**చిప్పగిరి,డిసెంబరు 29,ప్రభాతవార్త :** ఉపాధి హామీ పథకం జాబ్‌కార్డు ఉన్న ప్రతిఒక్కరు తమ ఆధార్ కార్డుకు లింక్‌అప్ చేయించుకోవాలని ఏపిఓ మాధవశంకర్ తెలిపారు. గురువారం మండల కార్యాలయంలో ఉపాధి హామీ,ఫీల్డ్ అసిస్టెంట్స్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వ ఆదేశాల మేరకు జాబ్‌కార్డు పొందిన ప్రతిఒక్కరు కూడా జాబ్‌కార్డులకు ఆధార్‌తో లింకప్ ఉంటేనే ఉపాధి హామీ వేతనాలు అందుతాయన్నారు. ఉపాధి హామీ పనులు చేసే సమయంలో ఒక వ్యక్తి ఉన్న కూడా ఫోటో తీసి జియో ట్యాగింగ్ చేయాలని ఉపాధి సిబ్బందికి సూచించారు. మండలంలో ఉపాధి హామీ పనుల శాతం పెరిగేలా చూసుకోవాలన్నారు. సమావేశంలో టెక్నికల్,ఫీల్డ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

## పిల్లల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దడమే వైసిపి లక్ష్యం

**తుగ్గలి,డిసెంబరు 29,ప్రభాతవార్త :** పిల్లల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దడమే వైసిపి లక్ష్యమని మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ నాగభూషణం రెడ్డి,పెరవలి రంగనాథ స్వామి రైతు సహకార సంఘం ఛైర్మన్ రంగనాథ్‌రెడ్డిలు పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని రాంపల్లి,రామలింగయ్యపల్లె గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భావితరాల పిల్లల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దాలన్నదే సిఎం జగన్ ధ్యేయమన్నారు. గతంలో ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు లేకుండా పిల్లలు చదువుకోవడానికి ఇబ్బందులు పడేవారన్నారు. ముఖ్యమంత్రి రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న పేద విద్యార్థులకు బైజుస్ విద్య కంటెంట్‌తో ట్యాబ్‌లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. తలరాతలు మారాలంటే చదువు ఒక్కటే మార్గం అని తద్వారా విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని మెరుగైన విద్యను అభ్యసించాలని కోరారు. విద్యాకమిటీ ఛైర్మన్ ఓబులేష్,మాజీ విద్యాకమిటీ ఛైర్మన్ బలరాముడు,వైసిపి నాయకుడు ఈశ్వర్‌రెడ్డి,తిమ్మారెడ్డి,నాగిరెడ్డి,వడ్డే వెంకటరాముడు తదితరులున్నారు.

## 'వెనుకబడిన వర్గాల రిజర్వేషన్లు పెంచాలి'

**కొలిమిగుండ్ల, డిసెంబరు 29, ప్రభాతవార్త :** దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారటీ వర్గాల రిజర్వేషన్లు జనాభా నిష్పత్తి ప్రకారం పెంచాలని ఎమార్పీస్ జిల్లా నాయకులు మాధవ, సుబ్బదాస్, మద్దిలేటి, చిన్న నరసింహులు తదితరులు డిమాండ్ చేశారు. గురువారం ఎపి ఎమ్మార్పీస్ అధ్యక్షులు దండువీరయ్యమాదిగ ఆదేశాల మేరకు, మండల కమిటీ అధ్యక్షులు క్రిష్ణయ్య ఆధ్వర్యంలో రిజర్వేషన్లు పెంచాలంటూ కొలిమిగుండ్ల తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా ధర్నా నిర్వహించారు. పాఠశాల, కళాశాల విద్యార్థులకు వైఎస్సార్ భీమా వర్తింపజేయాలని వారు డిమాండ్ చేశారు. రిజర్వేషన్లు 80శాతం పెంచడానికిరాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చి, పార్లమెంటులో ప్రత్యేక చట్టం చేయాలని ఎమ్మార్పీస్ డిమాండ్ చేస్తోంది. ఈ కార్యక్రమంలో ఓబులేషు, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## పల్లెదొడ్డి కన్వీనర్‌గా బోయ లక్ష్మీ

**దేవనకొండ,డిసెంబరు 29,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వైసిపి సచివాలయ కన్వీనర్లుగా పల్లెదొడ్డి గ్రామ సచివాలయానికి బుర్రకుంట గ్రామానికి చెందిన బోయ లక్ష్మీ,టైలర్ లక్ష్మన్న,లక్ష్మినారాయణలు గురువారం ఆలూరులో మంత్రి గుమ్మనూరు జయరాం ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా సచివాలయ కన్వీనర్ బోయ లక్ష్మీదేవి మాట్లాడుతూ సిఎం జగన్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సచివాలయాలకు తనను సచివాలయ కన్వీనర్‌గా నియమించినందుకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం,దేవనకొండ మండల జడ్‌పిటిసి రామకృష్ణ(కిట్టు)లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సాయంత్రం జడ్‌పిటిసి రామకృష్ణ పల్లెదొడ్డి సచివాలయ కన్వీనర్‌గా ఎన్నికైన బోయ లక్ష్మీదేవి,భర్త నాయుడును శాలువా,పూలమాలతో సన్మానించారు. అలాగే జడ్‌పిటిసి రామకృష్ణను బుర్రకుంట నాయుడు సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కప్పట్రాళ్ల రాము,రామకృష్ణ,శ్రీనివాసులు,రాముడు,భాస్కర్ తదితరులున్నారు.

## 'వైసీపీ పాలనలో ప్రజల కష్టాలు ..'

**కొలిమిగుండ్ల, డిసెంబరు 29, ప్రభాతవార్త :** వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి రాష్ట్రంలో సామాన్య, మధ్యతరగతి ప్రజలకు తీవ్ర కష్టాలు మొదలయ్యాయని టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల రామేశ్వరరెడ్డి పెర్కొన్నారు. గురువారం సాయంత్రం కొలిమిగుండ్ల మండలంలోని అంకిరెడ్డిపల్లె గ్రామంలో నంద్యాల రామేశ్వరరెడ్డి, నంద్యాల నారాయణరెడ్డి, ఈశ్వరరెడ్డి, రవిప్రకాశ్‌రెడ్డిల ఆధ్వర్యంలో 'రాష్ట్రానికి ఇదేం కర్మ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలకు వివరించారు. మరోవైపు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నిత్యావసర సరుకులు, విద్యుత్ బిల్లులు, వివిధ రకాల పన్నులు పెంపుదల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందుల్లో వున్నారని పెర్కొన్నారు. ప్రభుత్వం అన్నింటా విఫలమయ్యిందని పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బీసీ వ్యక్తిగత పిఏ మురళీమోహన్‌రెడ్డి, పలువురు టిడిపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో టిఎన్‌ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్

**వెల్దుర్తి,డిసెంబర్29,ప్రభాతవార్త :** వెల్దుర్తిలో టిఎన్‌ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతం అయ్యింది.స్థానిక తెదేపా కార్యాలయం నుంచి మండల తెలుగుయువత అధ్యక్షులు సుధాకర్‌గౌడ్,టిఎన్‌ఎస్ఎఫ్ నాయకులతో కలిసి జూనియర్ కళాశాలను మూయించి విద్యార్థులను బయటకు పంపారు.అదేవిధంగా పట్టణంలోని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలను మూయించి బంద్ చేశారు.ఈ సందర్భంగా సుధాకర్‌గౌడ్ మాట్లాడుతూ విద్యారంగ సంస్థలను వైకాపా ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందన్నారు.జిఓ నెంబర్77 రద్దు చేసి పిజి విద్యార్థులందరికి ఫీజు రీయంబర్స్‌మెంట్ వర్తింపచేయాలన్నారు. ప్రతి విద్యార్థికి షరతులు లేకుండా విద్యాదీవెన,వసతిదీవెన,అమ్మఒడి అందించాలన్నారు.పాఠశాలల వీలీన జిఓలను తక్షణమే రద్దు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో టిఎన్‌ఎస్ఎఫ్ నాయకులు రాంబాబు,రాఘవేంద్ర,అభి తదితరులు పాల్గొన్నారు.

## 31న వాహనాల బహిరంగ వేలం ప్రకటన

**ఆదోనిటౌన్, డిశంబర్29, ప్రభాతవార్త ;** ఆదోని సెబ్ స్టేషన్‌లలో వివిధ కేసుల్లో పట్టుబడ్డ 85 వాహనాలకు ఈనెల 31వ తేదీన నంద్యాల ఈఎస్ ఆధ్వర్యంలో ఆదోని సెబ్‌స్టేషన్ ఆవరణలో బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని సెబ్ అధికారులు తెలిపారు. ఆసక్తి గల వారు ఉదయమే స్టేషన్‌కు వచ్చి దారావత్తు మొత్తం రూ.3 వేలు చెల్లించి ఎంట్రీ పాసులు తీసుకోవాలని సూచించారు.

## కర్ణాటక మద్యం పట్టివేత

**ఆదోనిటౌన్, డిశంబర్29, ప్రభాతవార్త ;** అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలిస్తున్న ఓ వ్యక్తిన అదుపులోకి తీసుకుని అరెస్టు చేసినట్లు సెబ్ సీఐ హరిక్రిష్ణగురువాఆం విలేకరులకు తెలిపారు. ఆదోని సెబ్ అధికారులు ఆదోని పట్టణంలోని మదిరె క్రాస్ రోడ్డు వద్ద తనిఖీలు చేస్తుండగా ఆదోని పట్టణానికి చెందిన బోయ రంగస్వామి అనే వ్యక్తి ఒక మోటార్ సైకిల్ మీద 12 మద్యం బాక్సులు ఓసీ డీలక్స్ విస్కీ మద్యం తెస్తుండగా గుర్తించి, అతనిని అరెస్టు చేసి సదరు మోటార్‌సైకిల్‌ను, మద్యం బాక్సులను స్వాధీనం చేసుకున్నటుల సెబ్ సీఐ హరిక్రిష్ణ తెలిపారు. ఈ దాడుల్లో డీటీఎఫ్ ఎస్ఐ స్వామినాథన్, ఇంటెలిజెన్స్ పీసీ సోమేష్, ఇతర సిబ్బంది ఉన్నారు.

## వార్తకు స్పందన
## విద్యుత్ స్తంభాన్ని మార్చిన విద్యుత్ అధికారులు

**మిడుతూరు, డిశంబర్29, ప్రభాతవార్త ;** మిడుతూరు-పీరుసాహెబ్‌పేట గ్రామాల మధ్య రహదారి పక్కన ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభాన్ని తొలగించి ఆ స్థానంలో మరో స్తంభాన్ని ట్రాన్స్‌కో అధికారులు ఏర్పాటు చేశారు. ఇటీవల వార్త దినపత్రికలో ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభం అనే వార్త ప్రచురితమయ్యింది. దీంతో విద్యుత్‌శాఖ అధికారులు స్పందించి విరిగిన విద్యుత్ స్తంభాన్ని తొలగించి కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేశారు. దీంతో విద్యుత్ అధికాయుకు పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

# కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

**- విద్య అందితేనే అభివృద్ధి సాధ్యం**
**- రాష్ట్ర సంచార డెవలప్‌మెంట్ వేల్ఫేర్ బోర్డు మెంబరు**



**నంద్యాల విద్య, డిసెంబరు 29, ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విద్యారంగంలో ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా పనిచేసేలా చర్యలు తీసుకునేందుకు అధికారులు శక్తివంచన లేకుండా కృషిచేయాలని డినోటిఫై సంచార వర్గాల డెవలప్‌మెంట్ అండ్ వేల్ఫేర్ బోర్డు మెంబరు తుర్క నరసింహా పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని విడియో కాన్ఫరెన్స్ హాల్‌లోని జిల్లాలోని విద్యాశాఖ, పోలీస్, సాంఘీక సంక్షేమశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. డిఆర్వో పుల్లయ్య, జిల్లా విద్యాశాఖాధికారి ఎం అనురాధ, జిల్లా ఎస్పీ, ఎస్టీ సెల్ డిఎస్పీ రామాంజినాయక్, డిఆర్‌డిఎ పిడి శ్రీధర్‌రెడ్డి, సాంఘీకసంక్షేమశాఖ అధికారి చింతా మణిలు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది మహానుభావులు పుట్టిన రాయలసీమ ప్రాంతం ఈనాడు ఎంతో అభివృద్ధి చెదింది అన్నారు. విద్య అట్టడుగు ఉన్న ప్రజలకు అందితేనే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుంద న్నారు. మనదేశ ప్రధాని నరేంద్రమోధీ మానవాభివృద్ధి కోసం కృషిచేస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ విద్యపట్ల అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అందుకు నిదర్శనమే ఈరోజు దేశంలో ఆంధ్రప్రదేశ్ విద్యలో మంచి ర్యాంకింగ్‌లో ఉందని తెలిపారు. నూతన జాతీయ విద్యావిధానం లో పాఠ్యాంశాలతో ఉపాధ్యాయులతో చర్చించి సలహాలు, సూచనలు అందజేయాలన్నారు. శాంతిభద్రతల అంశంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులకు సంబంధించి నివేదిక ఇవ్వడంతో పాటు సదరు కేసులో కమిట్ అయిన వారికి ఏవిధంగా పరిహారం చెల్లించారు తదితర అంశాలపై ఎస్సీ, ఎస్టీసెల్ డిఎస్పీ రామాంజినాయక్‌ను అడిగి తెలుసుకొని దానిపై మొత్తం నివేదిక ఇవ్వాలన్నార. సంచార జాతుల పిల్లలందరు రాబోయే రోజుల్లో ఉన్నత విద్యను చదువుకునే అవకాశాలు జిల్లా విద్యాశాఖాధికారి, సాంఘీక సంక్షేమ అధికారి కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లాలోని మోడల్ స్కూల్స్ ప్రిన్సిపాల్స్, హెచ్ఎంలు, వివిధ సబ్జెక్టులకు సంబంధించిన ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.

## నేడు రూ 56.5 లక్షల అబివృద్ధిపనులకు కాటసాని ప్రారంభము

**బిజినవేముల(కోవెలకుంట్ల), డిశంబరు 29, ప్రభాతవార్త :** వైసిపి ప్రభుత్వం అబివృద్ధికి దూరము పదానికి రూపుమాపుతు నేడు రూ 56.5లక్షల అబివృద్ధి పనులకు యంయల్ఎ కాటసానిరామిరెడ్డి ప్రారంభోత్సవము చేయనున్నారు. కోవెలకుంట్ల మండలంలోని బిజినవేముల గ్రామంలో రూ 21.5లక్షలతో నిర్మించిన అర్‌బికే కేంద్రముతో పాటు రూ 35లక్షలతో నిర్మించిన సచివాలయం భవనాలను యంయల్ఎ కాటసానిరామిరెడ్డి ప్రారంభోత్సవము చేస్తున్నారని మండల వైసిపి పార్టి అధ్యక్షులు భీమిరెడ్డి ప్రతాపరెడ్డి చెప్పారు. ఈ సందర్భముగా అయన మాట్లాడుతూ నిత్యము ప్రతిపక్షాలు అబివృద్ధి జరుగ లేదని అసత్యాలు ప్రచారము చేస్తున్నాయని అబివృద్ధి అంటే రోడ్లు వేస్తే కాదు గ్రామాలో పరిపాలన సౌలభ్యము కోసం చేపట్టే భవనాలు కూడా అబివృద్ధి బాటలోకి వస్తాయని వారికి ఎందుకు తెలియటము లేదని అన్నారు. అందుకే బిజినవేముల గ్రామంలో పరిపాలన సౌలభ్యము కోసం యంయల్ఎ కాటసాని. రామిరెడ్డి రూ 56.5లక్షలతో నిర్మించిన భవనాలకు నేటి సాయంత్రము 3.30నిమిషాలకు ప్రారంబోత్సవము చేసి గ్రామానికి అంకితము చేస్తున్నారని చెప్పారు.

## ప్రభుత్వ స్థలాలు .. వంక పొరంబోకు స్థలాలపై సమగ్ర సర్వే

**కోడుమూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త :** కోడుమూరు పట్టణంలో ప్రభుత్వ స్థలాలతో పాటు వంక, రస్తా పొరంబోకు, గ్రామ కంఠా స్థలాలపై సమగ్ర సర్వే నిర్వహిస్తున్నామని స్థానిక తాహశీల్దార్ శేషఫణి తెలిపారు. పట్టణంలోని 103,110 ప్రభుత్వ స్థలాలు ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించుకున్నట్లు తమకు ఫిర్యాదులు వచ్చాయని, అందుకే ఈస్థలాలపై పూర్తి స్థాయిలో సర్వే చేస్తున్నామని, ఈ సర్వేకు ప్రజలు సహకరించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న భూరక్షణ హక్కు పథకం కార్యక్రమాన్ని కూడా కోడుమూరు మండలంలో నిర్వహిస్తున్నామని, ప్రభుత్వానికి చెందిన స్థలాలపై సమగ్ర సర్వే జరిపి వాటిని క్రమబద్ధీకరణ చేయనున్నామని చెప్పారు. రెవెన్యూ అధికారుల వెంట కోడుమూరు జడ్పీటీసీ సభ్యుడు బరుసు రఘునాథ్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు క్రిష్ణారెడ్డి, విర్వోలు ఎల్లప్ప, నారాయణ, సంజీవరెడ్డి, మండల సర్వేయర్, పంచాయతీ కార్యదర్శి అజయ్‌భాస్కర్, స్థానిక వైకాపా నాయకులు రవికుమార్ కుమార్‌రెడ్డి, బొజ్జిరెడ్డి, మాసుం తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ పార్టీ అధికారంలోకి రావాలంటే చిత్తశుద్ధితో పనిచేయాలి

**పత్తికొండ, డిసెంబర్29, ప్రభాతవార్త:** వైఎస్సార్‌సీపీ మళ్లీ అధికారంలోకి రావాలంటే వలంటరీలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు తెలియజేయాలని అలాగే సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు అన్ని సేవలు సకాలంలో అందించాలని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీదేవి అన్నారు. గురువారం పత్తికొండలోని టీటీడీ కళ్యాణ మండపంలో పార్టీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ గ్రామాలు, పట్టణాల పరిధిలో, వార్డుల్లో పనిచేస్తున్న వలంటరీలు వైఎస్సార్‌సీపీ సచివాలయ కన్వీనర్లతో సమన్వయంతో పనిచేసి అన్ని అంశాలలో ప్రజలతో మమేకం కావాలని ఆమె సూచించారు. సచివాలయాల పరిధిలో ఎంపిక చేసుకున్న వైఎస్సార్‌సీపీ కన్వీనర్లు పార్టీ కోసం పనిచేయాలని వారిదే బాధ్యతని ఆమె అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలంటే గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా వలంటరీలను పర్యవేక్షించి ప్రతి లబ్దిదారుడికి మన సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆమె సూచించారు వలంటరీలు బాధ్యతయుతంగా తీసుకుని ప్రతి ఇంటికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. ప్రతి ఇంటికి ఏదో పథకం ద్వారా మూడు సంవత్సరాల పాలనలో ఒక్కొక్క ఇంటికి రూ. 1.60లక్షల దాకా అందించిన ప్రభుత్వం మనదని మనం మన బాధ్యతగా వలంటరీలు, సచివాలయాల పరిధిలో ఉన్న అన్ని సంక్షేమ పథకాలను ప్రజలకు సమాధానాలు చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నారాయణదాస్, మాజీ ఎంపిపి నాగరత్నమ్మ, సర్పంచ్ కొమ్ము దీపిక, సర్పంచ్‌లు, వైసీపీ నాయకులు శ్రీరంగడు, కారం నాగరాజు, కొలంట్ల నాగరాజు, కోతిరాళ్ల సర్పంచ్ ఆంజనేయ, చక్రాల సర్పంచ్ శ్రీరాములు, భాస్కర్ నాయక్, కేశవరెడ్డి, చంద్రశేఖర్, కారుమంచి నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## నరసింహ మృతి బాధాకరం

**కౌతాళం, డిశంబర్29, ప్రభాతవార్త ;** మండలంలోని కాత్రికి మాజీ సర్పంచ్ చంద్రన్న తండ్రి నరసింహా అనారోగ్య కారణంగా మృతిచెందిన విషయం విధితమే. విషయం తెలుసుకున్న టీడీపీ సీనియర్ నాయకులు ఉలిగయ్య బాధితా కుటుంబాన్ని పరామర్శించి, వారికి తగిన ధైర్యం ఇవ్వాలని దేవుడిని ప్రార్థించారు. నివాళులు అర్పించిన వారిలో గ్రామ నాయకులు ఈరన్న, బంగారయ్య, లక్కే గోవిందు, నాగేష్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## కాత్రికి మాజీ సర్పంచ్‌కు పితృవియోగం

**కౌతాళం, డిశంబర్29, ప్రభాతవార్త ;** మండలంలోని కాత్రికి గ్రామ మాజీ సర్పంచ్ చంద్రన్న తండ్రి నరసింహ(65) బుధవారం రాత్రి మరణించారు. ఈయన గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో ఆదోని ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మరణించాడు. నరసింహ మృతితో కాత్రికి గ్రామంలో విషాధచాయలు అలుముకున్నాయి. పలువురు పార్టీ నాయకులు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, మంత్రాలయం నియోజకవర్గంలోని సీనియర్ నాయకులు ఉలిగయ్య, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసపఎ , రైతుసంఘం రాష్ట్ర నాయకులు అడివప్పగౌడ్, రైతుసంఘం జిల్లా నాయకులు వెంకటపతిరాజు, డాక్టర్ రాజానంద్, లంకే గోవిందు, పలు గ్రామాల సర్పంచులు, టీడీపీ కార్యకర్తలు, ప్రజలు అంతిమయాత్రలో పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

**కౌతాళం, డిశంబర్29, ప్రభాతవార్త ;** మండలంలోని సులేకేరి, మదిరె, హాల్వి, నదిచాగి అన్ని గ్రామాల్లో విద్యాసంస్థల బంద్ జీవోనంబర్77ను రద్దు చేస్తూ పీజీ విద్యార్థులు అందరికీ ఫీజు రీయింబర్స్‌మెంటు వర్తించాలని ఏడేడు విద్యాసంస్థల పునర్విభజన పేదలకు ఉచిత విద్యను అందజేయాలని కౌతాళం టీఎన్ఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం వారు విద్యాసంస్థల బంద్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల ప్రక్రియను సంబంధించి జీవోలను 84, 85, 117, 128 తక్షణమే రద్దు చేయాలన్నారు. సంక్షేమ హాస్టళ్లలో నాణ్యమైన మెనూ అమలు చేయడంతోపాటు మరియు కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, విద్యార్థులందరూ పాఠ్య పుస్తకాలు అందుబాటులోకి తీసుకురావాలని, విద్యార్థులందరికీ యూనిఫాంలను అందించాలన్నారు. ఈ ప్రభుత్వ శాఖలో ఖాళీగా ఉన్న 2.50 లక్షల ఉద్యోగాలకు సంబంధించిన జాబ్ క్యాలెండర్‌ను వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ మండల ఉపాధ్యక్షుడు శ్రీరామ్, సెక్రటరీ నాగరాజు, వైస్ సెక్రటరీ మైబు, వీరేష్, మహ్మద్, రవి, వినోద్, మరిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే ఉన్నతస్థానాలను సాధించవచ్చు

**ప్యాపిలి డిసెంబరు29(ప్రభాతవార్త):** విద్యతోనే ఉన్నతస్థానాలను సాధించవచ్చని సర్పంచ్ సరోజమ్మ అన్నారు. మండల పరిధిలోని చంద్రపల్లి గ్రామంలో ఉన్నతపాఠశాలలో గురువారం విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎనిమిదవ తరగతి నుండి ఉత్తమ పలితాలు సాధించాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం బైజూస్ కంపెనీతో ఒప్పందం చేసుకుందని తెలిపారు. కార్పోరేట్ విద్యాసంస్థల విద్యార్థులతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పోటి పడే విధంగా తీర్చిదిద్దాలనే ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని పేర్కోన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకోని ఉన్నతవిద్యను అభ్యసించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం విజయభాస్కర్, ఉపాధ్యాయులు మురళీమోహన్, తిరుమలమ్మ తదితరులు పాల్గోన్నారు.

## విద్యావ్యతిరేక విధానాలు వెనక్కి తీసుకోవాలి

**ఆదోని, డిసెంబరు 29, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న విద్యావ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు బెస్త జయసూర్య, ప్రధాన కార్యదర్శి రాజారత్నంలు డిమాండ్ చేశారు. గురువారం టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసే దిశగా అడుగులు వేస్తోందని నాడు-నేడు పేరుతో నాసిరకం పనులు చేస్తున్నారని పాఠశాలలో పై పెచ్చులు ఊడి పిల్లల తలలు పగలడం జరుగుతోందన్నారు. విద్యాదీవెన, వసతి దీవెన బకాయిలు పెడుతూ విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. జీఓ నంబర్ 77ను రద్దు చేసి పేద ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలన్నారు. అనంతరం ఉపాధ్యక్షులు గణేష్, శివవర్మ, గురు, నూర్‌లు మాట్లాడుతూ టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ విజయవంతమైనట్లు తెలిపారు. విద్యాసంస్థల బంద్‌కు సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యదర్శి కిషోర్, శశి, వెంకీ, గౌతం, నాయకులు రిచార్డ్, అభి, చరణ్, అభిరాజ్, రామాంజి, కుమార్, తదితరులున్నారు.

## గిన్నీస్‌బుక్ రికార్డు సాధించాలని చైతన్య సైకిల్ యాత్ర

**- అభినందించిన మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి**

**బనగానపల్లెరూరల్, డిసెంబర్29, ప్రభాతవార్త:** గిన్నీస్‌బుక్ రికార్డు సాధించాలనే పట్టుదలతో సైకిల్‌యాత్ర చేస్తున్న చైతన్యను బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి గురువారం అభినందించారు. ఈ మేరకు నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెంకు చెందిన ఆర్యవైశ్య ముద్దు బిడ్డ చైతన్య అనే యువకుడు 28రాష్ట్రాల మీదుగా 50వేల కిలోమీటర్లు 600 రోజులు సైకిల్‌యాత్ర చేస్తూ గురువారం బనగానపల్లెకు చేరుకున్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి, నంద్యాల జిల్లా టీడీపీ వాణిజ్య విభాగం అధ్యక్షులు, ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్యలు చైతన్యను అభినందించి శాలువకప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అదే విధంగా చైతన్య అనుకున్న లక్ష్యం మేరకు సైకిల్‌యాత్ర విజయవంతంగా పూర్తి చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బింగిమల్ల సుబ్రహ్మణ్యం, బొబ్బల మద్దిలేటిరెడ్డి, శేషశయనారెడ్డి, రిటైర్డ్ హెచ్ఎం వెంకట్రామిరెడ్డి, బాలతిమ్మారెడ్డి, హరికుమార్‌రెడ్డి, గుళ్లదుర్తి హరి, లక్ష్మికాంతరెడ్డి, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యకు పెద్దపీఠ వేసిన ముఖ్యమంత్రి జగన్

**హొళగుంద, డిసెంబరు 29, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్యాభివృద్ధికి పెద్దపీఠ వేశారని ఎల్లార్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం కబీర్, యువనేత ఎస్‌కె గిరిలు అన్నారు. గురువారం మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌కె గిరి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్యాభివృద్ధి కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ప్రభుత్వం అందచేసిన ట్యాబ్‌లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడమే జగనన్న సంకల్పమన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయన్నారు. విద్యార్థుల కోసం విద్యాదీవెన, అమ్మఒడి, జగనన్న గోరుముద్ద, విద్యాకానుక అనేక పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ రంగస్వామి, వైస్ చైర్మన్ మహంతేష్, గోపాల్, వెంకటేష్, చంద్రమౌళి, వీరేష్, రమేష్ తదితరులున్నారు.

## సచివాలయ సిబ్బంది నిర్లక్ష్య సమాధానం

**- మొదలైన పించన్ల పరిశీలన**

**మద్దికెర, డిసెంబరు 29, ప్రభాతవార్త :** మద్దికెర మండలంలో ప్రభుత్వం నుండి పొందుతున్న వివిధ ఫించన్‌దారులకు పించన్ల పరిశీలించమని ఆన్‌లైన్ ద్వారా వారి యొక్క సమాచారాన్ని సచివాలయాలకు పంపడం జరిగింది. అయితే ఇందులో వృద్దాప్య, వితంతు, వికలాంగులు పొందుతున్న వారికి ఇన్‌కమ్ టాక్స్ పేయర్స్, అధిక భూమి కలిగి ఉండుట, ప్రభుత్వ ఉద్యోగం, అధిక విద్యుత్ వినియోగం కలిగి ఉండుట తదితర అంశాలపై ప్రభుత్వం ఫించన్‌దారులకు నోటీసులు అందించడం జరిగింది. మండలంలో మొత్తం 92మంది వివిధ ఫించన్‌దారులకు నోటీసులు అందినట్లు ఎంపిడిఓ నరసింహమూర్తి గురువారం తెలిపారు. అయితే ఫించన్‌దారులు లబోదిబోమంటూ సచివాలయం చుట్టూ.. అధికారుల చుట్టూ.. వృద్దులు, వితంతు, వికలాంగులు తిరుగుతూ ఉండడంతో అయ్యోపాపం అని ప్రజలు అంటున్నారు. బిఎన్ పేటకు చెందిన నాగమ్మ అనే వృద్దురాలు రూ. 200లు నుండి ఫించన్ తీసుకుంటున్నప్పటికీ ఇప్పుడు ఇన్‌కమ్ ట్యాక్స్ ఎక్కువ ఉంది మీ కుటుంబ సభ్యులకు నోటీసులు అందడంతో పరుగు పరుగున సచివాలయం దగ్గరికి వెళ్లగా సచివాలయ సిబ్బంది మాకు తెలియదు అంటూ చేతులెత్తేయడం జరిగింది. నేను ఇన్‌కమ్ ట్యాక్స్ కట్టడం లేదు ఎలా అని అడుగగా మాకు తెలియదు నీపేరు వచ్చిందన్నారు. మరి ఎలా మేడం అని అడగ్గా మాకు తెలియదు పై అధికారుల దగ్గరకి వెళ్లు అనడంతో కన్నీరు మున్నీరై స్థానికంగా ఉన్న ఎమ్మార్పీఎస్ నాయకుడు పారా రాఘవేంద్ర ఆ వృద్దురాలి సమస్య తెలుసుకుని ఎంపిడిఓ దగ్గరికి వెళ్లి ఈ వృద్దురాలి సమస్య అదేవిధంగా సచివాలయ ఉద్యోగుల నిర్లక్ష్య సమాధానం గురించి ఫిర్యాదు చేయడం జరిగింది.

## ఒక మతానికే సచివాలయమా..!

**మద్దికెర, డిసెంబరు 29, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నటువంటి గ్రామ సచివాలయాలకు వివిధ రకాల మతస్తుల ఫోటోలు పెట్టి మత విభేదాలు ఏర్పరచే విధంగా అధికారులు, కాంట్రాక్టర్లు, వైసిపి నాయకులు వ్యవహరిస్తున్నారని మండల ప్రజలు గుసగుసలాడుతున్నారు. వివరాల్లోకెళితే మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన 1వ సచివాలయానికి హిందూ మతాముకు చెందిన కృష్ణుడి బొమ్మ సచివాలయంపై ఫోటో ఉంచడంతో ముస్లిం, క్రిస్టియన్ మతస్తులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. హిందూ మతానికి సంబంధించిందా.. ఈ సచివాలయం అంటూ వారు ప్రశ్నిస్తున్నారు. గత 6నెలల క్రితమే ఈ సచివాలయ పనులు అదృశ్య సంఖ్య తేదీ అచ్చు రాకపోవడంతో సచివాలయం ఇప్పటివరకు ప్రారంభించలేదని పలువురు వైసిపి నాయకులు అంటున్నారు. ఏది ఏమైనప్పటికీ అధికారం ఉంది కదా అని ప్రభుత్వ కార్యాలయాలపై ఒకే మతానికి చెందిన దేవుడి ఫోటో పెట్టడం ఎంతవరకు సమంజసమని పలువురు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా సచివాలయంపై ఉన్న ఫోటో తొలగించాలని పలువురు కోరారు. దీనిపై భవన నిర్మాణ శాఖ అధికారిని వివరణ కోరగా రాష్ట్రంలో ఏ సచివాలయాలపై దేవుని ఫోటోలు లేవని. ఇక్కడ దేవుని ఫోటో ఉంచారని తెలిపారు.

## ఆలూరులో విద్యాసంస్థల బంద్ విజయవంతం

**ఆలూరు, డిసెంబరు 29, ప్రభాతవార్త :** ఆలూరు మండలంలో విద్యారంగ సమస్యలపై టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ విజయవంతమైంది. ఆలూరు పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను నాయకులు బంద్ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్‌యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నా (కేజీ నుండి పిజీవరకు) వ్యతిరేక నిర్ణయాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీఓ 77ను రద్దు చేసి పిజీ విద్యార్థులకు ఫీజురీయింబర్స్‌మెంట్ వర్తింపచేయాలని పేదలకు ఉచిత విద్యను అందించాలన్నారు. అర్హులైన ప్రతి విద్యార్థికి విద్యా దీవెన, వసతి దీవెన, అమ్మఒడి పూర్తిస్థాయిలో అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వివేక్, తలారి సిద్దప్ప, శ్రీకాంత్, వినయ్ తదితరులున్నారు.

## రైతులకు నాణ్యమైన ఎరువులు అందించాలి

**- అధిక ధరలకు అమ్మితే చర్యలు తప్పవు**

**బండిఆత్మకూరు, డిసెంబరు 29, ప్రభాతవార్త:** రైతులకు నాణ్యమైన ఎరువులు అందించాలని మండలంలోని ఎరువులు, పురుగుమందుల దుకాణాల్లో అధిక ధరలకు అమ్మితే కఠినచర్యలు తప్పవని వారి లైసెన్స్‌ను రద్దు చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి స్వాతి అన్నారు. మండలంలోని వ్యవసాయ అధికారి కార్యాలయంలో గురువారం ఎరువులు, పురుగుమందుల డీలర్లకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సరైన ఎరువులు, పురుగుమందులను సరైన ధరలకు విక్రయించాలని, రైతులకు ఖచ్చితంగా రసీదులు ఇవ్వాలని, షాపుల ముందు స్టాక్‌బోర్డులు ఏర్పాటు చేసి ధరల పట్టిక ఉంచాలని గడువు ముగిసిన, అనాధికార ఎరువులను దుకాణాల వద్ద ఉంచరాని తెలిపారు. ఎప్పటికప్పుడు రిజిస్టర్‌లు అప్‌డేట్ చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఏఎలు అశోక్‌కుమార్‌రెడ్డి, అయేషాలు, ఎరువుల దుకాణాల డీలర్లు తదతరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించండి

**- ఎంఎల్ఏ వై. బాలనాగారెడ్డి**

**మంత్రాలయం, డిసెంబర్ 29, ప్రభాతవార్త:** మండలంలోని గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎంఎల్ఏ వై. బాలనాగిరెడ్డి వైద్యాధికారులను ఆదేశించారు. మంత్రాలయం మండలానికి నూతన వైద్యాధికారులుగా నియమితులైన డాక్టర్ రవికుమార్, భావన, ఇందులు ఎంఎల్ఏను గురువారం మర్యాద పూర్వకంగా కలిసి బోకే అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు ఉచితంగా అందిస్తున్న 104 సేవలు అందరికి అందేలా చూడాలని కోరారు. ప్రతి ఇంటికి వెళ్ళి వైద్య సేవలు అందించాలని పేర్కొన్నారు. వీరివెంట వైసిపి మండల నాయకులు పెట్రోల్ బంక్ శీను తదితరులు ఉన్నారు.

## పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలి

**కర్నూలు విద్య, డిసెంబరు 29, ప్రభాతవార్త:** ఉపాధ్యాయులు, పెన్షనర్లకు ప్రతినెల 1వ తేదినే జీతాలు చెల్లించాలని ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కర్నూలులోని ఎస్టీయు భవన్‌లో ఎస్టియు జిల్లా అధ్యక్షులు గోకారి అధ్యక్షతన జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయుల పిల్లల చదువులు, పెళ్లిళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న పిఎఫ్, ఏపీజీఎల్ఐ లోన్లు, ఫైనల్ చెల్లింపులు, సరెండర్ లీవ్‌లు, డిఎ బకాయిల కోసం నెలలు తరబడి ఎదురుచూసే పరిస్థితులు గతంలో ఎన్నడు లేవన్నారు. జీతాల కోసం కూడ రోడ్డెక్కె పరిస్థితులు రావడం దారుణమన్నారు. ప్రభుత్వం వెంటనే మొండి బకాయిలు విడుదల చేయడంతో పాటు 1వ తేదినే జీతాలు చెల్లించేలా సంబంధిత అధికారులకు స్పష్టమైన అదేశాలు విడుదల చేయాని లేనిపక్షంలో అందోళన చేయడానికి వెనుకాడబోమని స్పష్టం చేశారు. విద్యాసంవత్సరం ప్రారంభమై 6 నెలలు ముగిసినా విద్యారుథల సంఖ్య అవసరమైన టీచర్ల నియామకం చేయకపోవడం దారుణమన్నారు. ప్రధానోపాధ్యాయులు, టీచర్లు యాప్‌ల భారంతో సతమతమవుతున్నారని ప్రతిపాఠశాలకు ఒక కంప్యూటర్ టీచర్, వాచ్మెన్‌ను జాప్యం లేకుండా వెంటనే నియమించాలన్నారు. కెజిబివి టీచర్ల ఉపాధ్యాయులకు వెంటనే నవంబరు నెల జీతాలు చెల్లించాలని కోరారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి టికె జనార్థన్, రాష్ట్ర మైనార్టీ కన్వీనర్ ముదాసిర్ అహమ్మద్, సీనియర్ నాయకులు శేఖర్, యల్ల నాగరాజు, గోవిందు, భాస్కర్, వెంకట్రాముడు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మణ సామాజిక వర్గానికి మేలు చేయండి

**కర్నూలు విద్య, డిసెంబరు 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఆర్థికంగా దిగువన వున్న బ్రహ్మణ స్థితిగతుల గురించి ఆంధ్రప్రదేశ్ బ్రహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు నాగరాజు గారి రామరాజు బెంగుళూరులో బిజెపి ఎంపీ, జాతీయ యువజన అధ్యక్షులు తేజస్వీ సూర్యను మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడడం జరిగింది. ఈసందర్భంగా బ్రహ్మన స్థితిగతుల గురించి వివరించగా ఆయన అవకాశం చూసి ముఖ్యమంత్రికి మీ యొక్క సమస్యలను చెప్పుకునే అవకాశం కల్పిస్తానన్నారు. జాతీయస్థాయిలో మన సామాజిక వర్గ పరిస్థితులను బట్టి నిధులను ఏర్పాటు చేసి ఆదుకోవాలని రామరాజు కోరవడంతో వారు చక్కగా అనుకూలంగా స్పందించడం సంతోషకరమనా న్నరు. చక్కని అవకాశాన్ని అందిపుచ్చుకుని ఒక గొప్ప యువ నాయకుడిని మనసున్న మనిషిని కలిసినందుకు రాష్ట్ర అధ్యక్షులు వారికి రాష్ట్ర సంఘం తరుపున సభ్యులు అభినందనలు తెలిపారు.

## అనుమతి లేని వాహనాలను సీజ్ చేస్తాం

**మాధవరం(మంత్రాలయ), డిసెంబర్ 29, ప్రభాతవార్త:** అనుమతి లేని వాహనాలను ఎవరైనా రోడ్లపై తిప్పితే ఆ వాహనాలను తప్పకుండా సీజ్ చేస్తామనిఎంవిఐ(మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్) కె.ఎస్ దీప్తి అన్నారు. గురువారం మండల పరిధిలోని మాధవరం, మంత్రాలయంలోని వాహనాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం నుండి అనుమతి లేకుండా, అనుమతి ఉన్నా రెన్యూవల్ చేసుకోకుండా, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం తదితర రోడ్డు భద్రత నియమాలను ఉల్లంఘించిన నాలుగు వాహనాలను సీజ్ చేశారు. ఆటోలు, ట్యాక్సీలు, లారీలు తదితర వాహనాలను తనిఖీ చేసి చలానాలు విధించారు. డ్రైవర్లు ఎవరైనా ప్రభుత్వ నియమ, నిబంధనలు పాటించకపోతే తప్పకుండా వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## సాంప్రదాయ రీతిలో జరిగిన తిరుప్పావడ సేవ

**నంద్యాల హాస్పటల్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** ధనుర్మాస శుభసమయాన శ్రీమహావిష్ణువు అలంకార ప్రియుడు అయిన స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన శీతాకాలంను దివ్యప్రసాదం అందించే దివ్యసేవయే తిరుప్పావడ సేవ అని పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని రామాలయంలో శ్రీభగవత్‌సేవా సమాజ్ అధ్వర్యంలో నిర్వాహకులు సముద్రాల సూరయ్య, వంకదార మధుసూదన్‌రావు, మాఘం గురుప్రసాద్, దేవరశెట్టి శ్రీనివాస్‌లు సమక్షంలో ఆనందనిలయంలో ఆనందనాయకుడు మిక్కిలి ఆనందం పొందారని పేర్కొన్నారు. మధుర వాగ్వసంత డా. హయగ్రీవాచార్యులు దివ్య విశ్లేషణతో గోవిందనామాలతో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంత్‌శర్మ, తరుణ్‌కుమార్ శర్మ, ఇతర వేదపండితుల వేదసూక్తులు, వేదవచనాలు, మంత్రపుష్పం, వేద ఆశీర్వాదంతో అందరు భక్తులకు కనువిందు చేశారు. పులిహోరతో, తిపీకారపు జిలేబి, మినపవడ, డ్రైఫూట్స్, కూరగాయబిల్లలతో వెంకటేశ్వరస్వామి నేత్ర దర్శనంతో అక్కడ హాజరైన జనసంద్రోహంతో కిక్కిరిసి పోయారు. భగవత్‌సేవా సమాజ్ పాలకవర్గ సభ్యులు భక్తాగ్రేసరలందరిని ఒక పద్ధతితో ప్రతిఒక్కరితో వింజామరలతో స్వామివారిని సేవించుకునే భాగ్యాన్ని కల్పించారు. కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవెంకటేశ్వరస్వామి వారి నేత్రదర్శనం మాటలత చెప్పలేని అనుభూతిని భక్తులు పొందారు. ఈధనుర్మాసంలో జరిగే ఇతర కార్యక్రమాల్లో అందరు పాల్గొనాలని వారు కోరారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాలమహానాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయకుల సమావేశం

**ఆదోనిటౌన్, డిశంబర్29, ప్రభాతవార్త ;** మాలమహానాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయకులు సమాలోచన సమావేశం ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు ఎస్సీలకు చెందిన అనేక సంక్షేమ పథకాలను కొనసాగించకుండా నిలిపివేయడం తగదని సభాధ్యక్షులు డేవిడ్‌రాజు, కో కన్వీనర్ పంతగాని రమేష్, జగడం సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని వ్యతిరేకిస్తూ రెండు రాష్ట్రాల మాల మహానాడు నాయకులు ఉద్యమాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. కీ.శే. పీవీరావుతో పనిచేసిన రెండు రాష్ట్రాల్లోని మాలమహానాడు సంఘాలను బలోపేతానికై కృషి చేయాలన్నారు. ఏర్పడిన కొత్త కమిటీలు రెండు రాష్ట్రాల్లో పనిచేస్తాయని చెప్పారు. ఈ సమావేశంలో నాయకులు తలమల హాసన్‌కుందా, వెంకటేశ్వర్లు, ఎర్రమళ్ల రాములు, యమల సుదర్శ్, బొజ్జప్ప, భరత్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మఠానికి విరాళాలు సమర్పించిన భక్తులు

**మంత్రాలయం, డిసెంబర్ 29, ప్రభాతవార్త :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠానికి పలువురు భక్తులు విరాళాలు సమర్పించినట్లు శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు గురువారం విలేకరులకు తెలిపారు. వివరాల మేరకు ముంబై పట్టణానికి చెందిన కెఎన్ నరసింహారావు రూ. లక్షపరిమళ పాఠశాల నిర్వహణకు, డొంబివిల్‌కు చెందిన కాంచన మంగల్ వాడేకర్ రూ. 70,000 ఆరోగ్యశాల నిర్వహణకు, బెంగళూరు పట్టణానికి చెందిన ఆర్ఎన్ బాలసుబ్రహ్మణ్య రూ. 1,55,000 ఉచిత అన్నదానానికి సమర్పించినట్లు చెప్పారు. వీరిని శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు ఫల, పుష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.

## రైతు ఫిర్యాదు మేరకు విచారణ చేసిన ఏఓ

**నందికొట్కూరు, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీనివాస ట్రేడర్స్ ఫెస్టిసైడ్స్ దుకాణంలో మిడుతూరు మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన రవీంద్రారెడ్డి అనే రైతు పురుగుల మందు కొనుగోలు చేసి తన పొలంలోని పంటకు పిచికారి చేయగా పురుగు (శనగ పచ్చపురుగు)ఉధృతి మాత్రం తగ్గలేదు. దీంతో రైతు తనకు నష్టం జరిగిందని మండల వ్యవసాయశాఖ అధికారికి ఫిర్యాదు చేశారు. దీంతో స్పంధించిన మండల వ్యవసాయశాఖ అధికారిణి బి. శ్రావణి గురువారం దుకాణాన్ని తనిఖీ చేశారు. రైతు కొన్న స్వాల్ కంపెనీ నోవాకోడ్ మందును పరిశీలించి దానిని నాణ్యత పరిమాణం కొరకు ల్యాబ్‌కు పంపుతామని తెలిపారు. అంత వరకు నోవాకోడ్ స్టాక్‌ను అమ్మకాలు నిలిపి వేయాలని దుకాణం యజమానిని ఆదేశించినట్లుగా ఏఓ తెలిపారు.

## టీడీపీ కార్యకర్తల మృతి బాధాకరం - టీడీపీ నాయకులు

**బనగానపల్లెరూరల్, డిసెంబర్29, ప్రభాతవార్త:** బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు గురువారం టీడీపీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుధవారం కందుకూరులో జరిగిన టీడీపీ బహిరంగ సభలో జరిగిన తొక్కిసలాటలో 8 మంది టీడీపీ కార్యకర్తలు మృతి చెందడం బాధాకరమని వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఐదు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం అధ్యక్షులు, ఆర్యవైశ్య నంద్యాల జిల్లా అధ్యక్షుడు టంగుటూరి శీనయ్య, తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అత్తార్ జాహీద్ హుస్సేన్, బనగానపల్లె పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఖాసీంబాబులు మాట్లాడుతూ నెల్లూరు జిల్లా కందుకూరు పట్టణంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బహిరంగ సభకు ప్రజలు, కార్యకర్తలు తండోపతండాలు తరలిరావడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే తోపులాటలో 8 మంది మరణించడం జరిగిందని అదే విధంగా దాదాపుగా 6 మందికి తీవ్ర గాయాలు కావడం జరిగిందన్నారు. ఈ ఘటన పై తెలుగుదేశం పార్టీ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిందన్నారు. ఈ మేరకు టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మరణించిన ఒక్కొక్క కుటుంబానికి తెలుగుదేశం పార్టీ తరుపున రూ. 25లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇస్తూ ఆ కుటుంబానికి సంబంధించిన పిల్లలకు, కుటుంబ సభ్యులకు అలాగే తీవ్ర గాయాలైన సభ్యుల కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని నారా చంద్రబాబు నాయుడు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. కావునా వారి ఆత్మకు శాంతికలగాలని ఆ భగవంతుడిని కోరుకుంటున్నామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, పట్టణ ఉపసర్పంచ్ బురాహనుద్దీన్, టీడీపీ బనగానపల్లె నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు రాయలసీమ సలాం, టీడీపీ పట్టణ వార్డు మెంబర్ వెల్కం ఫోటోస్టూడియో అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా తెలుగుదేశం పార్టీ

**దేవనకొండ, డిసెంబరు 29, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటుందని టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన దేవనకొండలో స్థానిక తెదేపా కార్యాలయంలో మండల టిడిపి నాయకులు బుధవారం కందకూరులో 8మంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మరణించడంతో వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని వేడుకుంటు 2ని॥లు మౌనం పాటించారు. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు మరణించిన ఒక్కొక్క కుటుంబానికి దాదాపుగా రూ. 20లక్షలు సహాయం చేస్తున్నారని అందుకు దేవనకొండ టిడిపి నాయకుల తరుపున ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తలు కూడా సంయమనం పాటించి మన అధినాయకుల కార్యక్రమాలు విజయవంతం చేయాలని కోరారు. మండల నాయకులు ఉచ్చీరప్ప, బడిగింజల రంగన్న, మల్లయ్య, మల్లికార్జునగౌడ్, ఆకుల వీరేష్, వెంకటస్వామిగౌడ్, బండ్లయ్య, నాగేశ్వరరావు, రాజగోపాల్‌గౌడ్, పొట్లపాడు వెంకటేష్, రమేష్, ఐటిడిపి నాయకులు రామాంజిని, సురేంద్రగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ టిఏ ప్రసాద్‌పై మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ దాడి..

**తుగ్గలి, డిసెంబరు 29, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బొందిమడుగుల గ్రామ పంచాయతీలో మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పనుల్లో టిఏగా పనిచేస్తున్న ప్రసాద్‌పై బొందిమడుగుల గ్రామానికి చెందిన మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ రామకృష్ణ ఉపాధి హామీ కార్యాలయంలో ఏపిఓ రామకృష్ణ ఆయా గ్రామాల టిఏల ముందే దాడికి పాల్పడ్డాడు. దాడికి గల కారణం.. బొందిమడుగుల పంచాయతీలో గతంలో చేసిన ఉపాధి పనులకు బిల్లులు చేయాలంటూ టిఏ ప్రసాద్‌ను మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ రామకృష్ణ ఒత్తిడి తేవడం జరిగిందని తెలుస్తోంది. టిఏ ప్రసాద్ పాత పనులకు తాను బిల్లులు చేయనంటూ మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ రామకృష్ణకు తెలపడంతో చెప్పడంతో అతడు ఆగ్రహంతో టిఏ ప్రసాద్‌పై దాడి చేయడం జరిగిందని అక్కడ ఉన్న వారు వివరించారు. టిఏపై దాడికి పాల్పడిన మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ రామకృష్ణపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు టిఏలు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## వైసిపి పాలనలో ప్రజలకు తప్పని ఇక్కట్లు

**- ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో తెదేపా నాయకులు**

**ఆదోని రూరల్, డిసెంబరు 29, ప్రభాతవార్త :** వైసిపి పాలనలో ప్రజలకు ఇక్కట్లు తప్పడం లేదని టిడిపి సీనియర్ నాయకులు, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ మదిరె భాస్కర్‌రెడ్డి, తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు కురువ దేవేంద్రప్ప, టిడిపి రాష్ట్ర బిసిసెల్ ఉపాధ్యక్షుడు గుడిసె శ్రీరాములు, ముస్లిం నాయకులు సాదీరవూఫ్, ఫక్రుద్దీన్‌లు అన్నారు. గురువారం మండల పరిధిలోని ధణాపురం గ్రామంలో తెదేపా నాయకులు శేషన్న, గ్యానప్ప, రాము, నాగిరెడ్డి, బసప్ప, వేమన్నల ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. టిడిపి సీనియర్ నాయకులకు గ్రామంలో కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ వైసిపి పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకున్నారు. అలాగే ప్రజల తరుపున టిడిపి చేస్తున్న పోరాటానికి మద్దతుగా 9261292612కు అందరితో మిస్డ్‌కాల్ ఇప్పించారు. నాయకులు వడ్డేమాన్ గోపాల్, రామచంద్ర, మాజీ ఎంపిపి మురళీ, మాజీ కౌన్సిలర్ మల్లికార్జున, సోమిరెడ్డి, నారాయణపురం షేక్షావలి, కారు మంచప్ప, మల్లేష్, రమేష్, నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకే ట్యాబ్‌ల పంపిణి : ఎమ్మెల్యే శిల్పా



**బండిఆత్మకూరు, డిసెంబరు 29, ప్రభాతవార్త:** ప్రస్తుతం ఉన్న సమాజంలో అరచేతిలోనే ప్రపంచం చుసుకుంటున్న తరుణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు ట్యాబ్‌లు ఎంతో ఉపయోగపడతాయని శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రమైన ఏపీ మోడల్‌స్కూల్‌లో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని 501 మంది విద్యార్థులకు, 52 మంది ఉపాధ్యాయులకు 553 ట్యాబ్‌లు పంపిణి చేసినట్టు తెలిపారు. పంపిణి చేసిన ట్యాబ్‌లలో 8,9,10 తరగతి సబంధించిన బైజూస్ కంటెంట్ సులభతరంగా అర్థం చేసుకునేందుకు ఉపకరిస్తుందన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని మంచి మార్కులు తెచ్చుకోవాలని తెలిపారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణి చేసిన ఘనత మనముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిదే అన్నారు. తల్లిదండ్రులకు పిల్లలు ఎటువంటి భారం కాకుండా వారి విద్యకొరకు అమ్మఒడి, విద్యాదీవెన, విద్యాకానుక, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలు పెట్టి పేదవాడి కుటుంబానికి అండదండలుగా నిలుస్తున్నారని తెలిపారు. అలాంటి వ్యక్తిని మళ్లీ మనం ముఖ్యమంత్రిగా చూడాలన్నారు. పేదపిల్లలందరు ఇంగ్లీషు మీడియంలో చదువుకోవాలన్నదే ముఖ్యమంత్రి జగన్ ఆశయమని అందుకు అనుగుణంగా విద్యారంగంలో వినూత్న మార్పులు చేస్తున్నట్లు తెలిపారు. ట్యాబ్‌ల పంపిణి కార్యక్రమంలో సౌకర్యాలు సక్రమంగా లేకపోవడంతో ఎంఇఓ కరిముల్లాపై ఎమ్మెల్యే మండిపడ్డార. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ వాసుదేవగుప్తా, తహశీల్దార్ ఉమా రాణి, ఎంపిపి దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి, జడ్పీటిసి బారెడ్డి రామతులశమ్మ, మండల కన్వీనర్ బారెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపిపి దేసు వెంకటరామిరెడ్డి, వైస్ ఎంపిపి రాగాల రమణ, సర్పంచులు మధురాణి, ఎరుకలి సంధ్య, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు కృష్ణమల్లారెడ్డి మాజీ సర్పంచు సుజాతమ్మ, సింగిల్ విండో చైర్మన్ బూరం శివలింగం, చిన్నసుబ్బారెడ్డి, విక్రం నాయక్, సుబ్బయ్య యాదవ్, శివగోపాల్‌రెడ్డి, పెద్దన్న, మోడల్‌స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు



**జూపాడుబంగ్లా, డిశంబర్ 29, ప్రభాతవార్త**

బడుగు, బలహీన వర్గాల్లో అర్హులందరికీ పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని నందికొట్కూరు ఎమ్మెల్యే తొగూరు ఆర్థర్ అన్నారు. జూపాడుబంగ్లా మండలంలోని భాష్కారాపురం గ్రామంలో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి ఆయన వెళ్లి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకొని వాటి పరిష్కారానికి ప్రాధాన్యత కల్పిస్తున్నామన్నారు. సమస్యలు పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం చేయకుండా సహకరించాలన్నారు. సంక్షేమ పథకాలు అందుతున్న వైనంపై ఆరా తీసి వాటి పరిష్కారానికి సత్వరమే చొరవ చూపాలని అధికారులను ఆదేశించారు. వైకాపా ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే ..అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందన్నారు. మూడున్నర యేళ్ల పాలనలో సిఎం ఇచ్చిన మాట ప్రకారం తూచా తప్పకుండా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు. ఓట్ల కోసం ఇంటింటికి వచ్చే నాయకులు అప్పట్లో వుండే వారని, ఇపుడు ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరించడం కోసం ప్రతి ఇంటికి వస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్ధార్ పుల్లయ్యయాదవ్, ఎంపిడిఓ మంజులావాణి, సర్పంచ్ గొల్ల మాధవి, ఏఓ కృష్ణారెడ్డి, ఏఈలు బషీర్, నాగేంద్ర, శ్రీనాథ్, వైకాపా నాయకులు పల్లె శివానందరెడ్డి, గొల్లగోవిందు, గొల్ల ఉశేనయ్య, మాజీ సర్పంచ్ నడిపి స్వామన్న, ఎస్సీఎస్టి మానిటరింగ్ కమిటీ సభ్యులు దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేల గండి ఆక్వోడేట్‌లో పడిపోయిన ఎఎస్సై

**- తృటిలో తప్పిన ప్రమాదం**

**జూపాడుబంగ్లా,డిసెంబర్ 29,ప్రభాతవార్త:** జూపాడుబంగ్లా మండలం భాస్కరాపురం గ్రామంలో గురువారం మధ్యాహ్నం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎఎస్సై జయన్న కార్యక్రమం ముగిసిన అనంతరం కె.సి.కెనాల్ గట్టుపై మోటారు సైకిల్‌పై పోలీసు స్టేషన్‌కు వెళుతుండగా మోటారు సైకిల్ అదుపు తప్పి నేల గండి ఆక్వోడేట్‌లో పడిపోయాడు. 10 మీటర్ల లోతులో మోటారు సైకిల్‌తో పాటు ఎఎస్సై గండి వాగులో పడిపోతు గట్టిగా రక్షించండి అంటు కేకలు వేయడంతో అటుగా పోతున్న భాస్కరాపురం గ్రామానికి చెందిన యువకులు ఆయన కేకలు విని పరుగెత్తుకొని వచ్చి ప్రమాదం చూచి అక్కడి నుండి వారు ఈ సమాచారాన్ని గ్రామస్తులకు చేరవేశారు. సుమారు 50 మంది బైక్‌లపై సంఘటనా స్థలానికి చేరుకున్నారు. కొంత మంది యువకులు ధైర్యంగా నేల గండి వాగులోకి దిగి ఎఎస్సై జయన్నను జాగ్రత్తగా బయటికి తీసుకొచ్చారు. ఈ ప్రమాదంలో ఎఎస్సైకి మూగ దెబ్బలు తగిలాయి. అదృష్ట వశాత్తు ప్రాణాపాయం నుండి బయటపడ్డాడు.

## ప్రతి కార్యకర్త ఒక సైనికుల్లా పనిచేయాలి- ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

- **ప్రజల వద్దకే సంక్షేమ పథకాలు**
- **అవుకు జెడ్పీటీసీ చల్లా శ్రీలక్ష్మి**
- **98శాతం హామీలను నెరవేర్చిన ప్రభుత్వం**



**అవుకు,డిసెంబర్29,ప్రభాతవార్త:** అవుకు పట్టణంలోని మండల పరిషత్ ఆవరణంలో గురువారం కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, అవుకు జెడ్పీటీసీ చల్లా శ్రీలక్ష్మి, ఎంపిపి చల్లా రాజశేఖర్‌రెడ్డి, చల్లా భాస్కర్‌రెడ్డి, మెట్ల రామిరెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అవుకు జెడ్పీటీసీ చల్లా శ్రీలక్ష్మి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో అర్హులైన ప్రతి పేదవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందన్నారు. అలాగే గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం దేశ చరిత్రలో ఒక నూతన అధ్యాయాన్ని మొదలుపెట్టిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఆమె తెలియజేశారు. అదే విధంగా 2024 ఎన్నికల్లో బనగానపల్లె నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా కాటసాని రామిరెడ్డి నిలబడడం జరుగుతుందని ఆయనను అత్యధిక మెజార్టీతో మళ్లీ గెలిపించి చల్లా కుటుంబ సత్తా చాటుతామని తెలియజేశారు. అనంతరం ఎంపిపి చల్లా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ ఫలాలు, అభివృద్ధి ప్రజల వద్దకు తీసుకువచ్చిన గ్రామ సచివాలయ వ్యవస్థ ఫలాలు ఇప్పుడు ప్రజలందరికి లబ్ధి చేకూరుతున్నాయని తెలియజేశారు. కాబట్టి వచ్చే ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించడానికి ప్రతి కార్యకర్త ఒక సైనికుల్లా పనిచేయాలని తెలియజేశారు. అనంతరం బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలలో ఇప్పటికే 98శాతం నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని తెలియజేశారు. అలాంటి ముఖ్యమంత్రి మళ్లీ కావాలంటే ప్రతిఒక్క కార్యకర్త ఒక సైనికుడి వలే పనిచేస్తేనే మనం మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చూస్తామని కార్యకర్తలకు తెలియజేశారు. పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు,ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## 16వ వార్డులో ఇదేం ఖర్మ రాష్ట్రానికి



**పత్తికొండ,డిసెంబరు 29,ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ చేపడుతున్న ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం గురువారం పట్టణంలోని 16వ వార్డులో జరిగింది. తెదేపా పట్టణ అధ్యక్షులు సింగం శ్రీనివాసులు, మాజీ కోఆప్షన్‌మెంబర్ పీరా హుసేన్ ఆద్వర్యంలో 16వ వార్డులో ఇంటింటింటికి తిరుగుతూ ప్రజలు వైసిపి పాలనలో ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు సింగం శ్రీనివాసులు మాట్లాడుతూ వైసిపి పాలనలో నిరుద్యోగులకు జాబ్‌క్యాలెండర్ లేక యువతీ,యువకులు నిరుద్యోగులుగా వున్నారన్నారు. రాష్ట్రంలో రైతులు, కార్మికుల సమస్యలను ప్రభుత్వం గాలికొదిలేసిందన్నారు. వైసిపి పాలన పోవాలంటే 2024ఎన్నికల్లో టిడిపి గెలిపించుకోవాలన్నారు. చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు ఉల్తెప్ప, రంగన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ రహదారుల భూసేకరణ వెంటనే పూర్తిచేయాలి

**- రాష్ట్ర అండ్ బి ప్రిన్సిపల్ సెక్రెటరీ**



**నంద్యాల, డిసెంబరు 29, ప్రభాతవార్త:** జాతీయ రహదారుల నిర్మాణాలకు సంబంధించి భూసేకరణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని, ఆర్ అండ్ బి ప్రిన్సిపల్ సెక్రెటరీ పిఎస్ ప్రద్యుమ్న అన్ని జిల్లాల కలెక్టర్లను, జాయింట్ కలెక్టర్లకు సూచించారు. గురువారం వెలగపూడి నుంచి విడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ చాంబర్ నుంచి కలెక్టరు డా.మనజీర్ జీలాని సామూన్, జేసి టి నిశాంతి, సెక్షన్ సూపరింటెండెంట్లు ఉన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారుల భూసేకరణకు సంబంధించి ప్రధాన ప్రాంతాల్లో మార్కెట్ ధరలకు, రైతులు కోరుతున్న ధరలకు భారీ వ్యత్యాసాలు ఉంటే కలెక్టర్లు, ప్రాజెక్టు డైరెక్టర్లు తనిఖీలు నిర్వహించి ధరలను నిర్ధారించాలని సూచించారు. కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో గుంతకల్లు జాతీయ రహదారికి సంబంధించి 29.19 హెక్టార్లు పట్టా భూములకు 8.51 హెక్టార్ల భూసేకరణ పూర్తి అయిందని మిగిలిన 20.68 హెక్టార్ల పట్టాభూముల భూసేకరణ పూర్తిచేయాల్సి ఉందన్నారు. అలాగే 17.21 హెక్టార్ల ప్రభుత్వ భూముల భూసేకరణ పూర్తి అయింది. 4.57 హెక్టార్ల అటవీభూములు భూసేకరణ పెండింగ్‌లో ఉందని కలెక్టరు వివరించారు. రహదారుల నిర్మాణాలకు నిధులు అందుబాటులో ఉన్నాయని భూసేకరణ పరిహారాల చెల్లింపు పూర్తిచేసి రహదారుల నిర్మాణాలు చేపట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

## గ్రామాల్లో మౌళిక వసతులు కల్పిస్తాం

**- సమస్యలు ఉంటే నా దృష్టికి తెలపండి : ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి**



**రచ్చుమర్రి(మంత్రాలయం),డిసెంబర్ 29,ప్రభాతవార్త:** మంత్రాలయం నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌళిక వసతులు కల్పిస్తామని ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగారెండో రోజు వైసిపి యువజన నాయకులు ప్రదీప్‌రెడ్డితో కలిసి గ్రామంలో పర్యటించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ముఖ్యంగా తాగునీరు, సిసి రోడ్ల, వీధి దీపాలు, డ్రైనేజీ కాలువలు, వైద్య సదుపాయం కల్పించాలని ప్రజలు ఎంఎల్ఏను కోరారు. తప్పకుండా ప్రభుత్వం తరుపున నిధులు మంజూరు చేయించి మౌళిక వసతులు కల్పిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో ఉన్న సచివాలయాన్ని తనిఖీ చేశారు. గ్రామంలో చేసిన అభివృద్ధి పనులు, ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ భీంరెడ్డి, ఇంఛార్జ్ విశ్వనాథ్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి ఎంకోబ, రోగప్ప, బొజ్జప్ప, రవిరెడ్డి, విజయ్ కుమార్, నరసింహులు, డీలర్ నాగేష్, పెద్దయ్య, మజ్జిగ శ్రీనివాసులు, తహశిల్దార్ చంద్రశేఖర్, ఎంపిడిఓ ప్రభావతి, పిఆర్ఏఈ నరసింహులు, ఏపిఓ తిమ్మారెడ్డి, ఏపిఎం జయశ్రీ తదితరులు పాల్గొన్నారు

## విద్య,వైద్యంకు పెద్దపీఠ వేసిన ముఖ్యమంత్రి జగన్

**- ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి**



**ఆదోని,డిసెంబరు 29,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్య,వైద్యంకు పెద్దపీఠ వేశారని నియోజకవర్గ ఎమ్మెల్యే వై సాయిప్రసాద్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని 36వ వార్డు సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారు. గడప గడపకు తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందరికి అందుతున్నాయా..లేదా..అని అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ముందుగా వైకాపా నాయకులు,కార్యకర్తలకు ఎమ్మెల్యే సాయికి పూలమాలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. రాష్ట్రంలో విద్యార్థుల కోసం అమ్మఒడి, విద్యాకానుక, విద్యా దీవెన, వసతి దీవెన వంటి పథకాలు ప్రవేశపెట్టారన్నారు. అలాగే ఆరోగ్యశ్రీ పథకం ప్రవేశపెట్టి ఉచిత వైద్యం అందిస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**హెల్త్ సెంటర్‌లు ప్రారంభోత్సవం :** మున్సిపాలిటీ పరిధిలోని రెండు ప్రైమరీ హెల్త్ సెంటర్లు(పిహెచ్‌సి) ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి రిబ్బన్‌కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సాయి మాట్లాడుతూ హెల్త్ సెంటర్‌కు వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## చిన్నహుల్తి సచివాలయ కన్వీనర్‌గా కారుమంచి ఎన్నిక



**పత్తికొండ,డిసెంబరు 29,ప్రభాతవార్త:** మండల పరిధిలోని చిన్నహుల్తి గ్రామంలోని సచివాలయానికి కన్వీనర్‌గా పెద్దహుల్తి గ్రామానికి చెందిన మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు కారుమంచి ఎన్నికయ్యారు. సచివాలయ కన్వీనర్‌గా కారుమంచి ఎన్నిక కావడంతో గురువారం మాజీ ఏఐవైఎఫ్ నాయకులు క్రాంతికుమార్ యాదవ్ పూలమాల, శాలువాతో సత్కరించి సన్మానించారు. సచివాలయ కన్వీనర్‌గా ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని క్రాంతికుమార్ యాదవ్ కోరారు. ఈ సందర్భంగా కారుమంచి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ పదవి కల్పించిన ఎమ్మెల్యే శ్రీదేవమ్మకు, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యం..!

**- జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్‌కుమార్**

**ఆలూరు,డిసెంబరు 29,ప్రభాతవార్త :** పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యమని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్‌కుమార్ అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల బాలుర, గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో ప్రిన్సిపల్ జమ్మన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఓరియంటేషన్ కార్యక్రమానికి జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పదిలో విద్యార్థులు కష్టపడి చదివి వందశాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా పాఠశాలలో పిల్లలపై టీచర్స్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు ఏ స్టెప్ టు సక్సెస్ అనే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులను గ్రేడ్‌లుగా విభజించి చదివిస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. అనంతరం వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన టీచర్లతో సబ్జెక్టు గురించి ఉపన్యాసం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల టీచర్స్ రాజేశ్వరి, రోజారాణి, పెద్దయ్య, రవి, రాజేంద్ర, రంగబాబు, విజయ్‌కుమార్, ఉమా, శ్రీప్రియ, సుధా శాంతి, సరస్వతి, ఆదిలక్ష్మి, నాగేశ్వరరావు, శివ, పరమేష్, మల్లికార్జున సూర్యప్రకాష్, రాజేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

**విద్యార్థులు కష్టపడి కాకుండ ఇష్టపడి చదవండి :** పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు కష్టపడి కాకుండ ఇష్టపడి చదివితేనే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్‌కుమార్ అన్నారు. 8వ తరగతి నుండి పదవ తరగతి వరకు చదివే పిల్లలకు జగనన్న ట్యాబ్స్ పంపిణీ చేశారు. అలాగే విద్యార్థులతో కలిసి మద్యాహ్న భోజనం చేసి విద్యార్థులను మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా..లేదా..అని అలాగే ఏవైన ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు..



## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**; ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి**

**ఆదోనిలీగల్, డిశంబర్29, ప్రభాతవార్త ;** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని రాయనగర్‌లోని పైకొట్టాలలో జరిగింది. వార్డుల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించే దిశగా అధికారులకు ఆదేశాలిస్తూ ప్రతి ఇంటికి వెళ్లి వారి కష్టసుఖాలు తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి పేదవాడి ముఖంలో చిరునవ్వు కనిపిస్తుందన్నారు. ప్రతి గడపలోనూ ఆప్యాయత అనురాగం ప్రజలు చూపిస్తున్నారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయిన తర్వాత రాష్ట్ర ప్రజల కష్టాలు తీరుస్తూ అమ్మ ఒడి, విద్యాదీవెన, వసతి దీవెన, రైతులకు పంట నష్టపరిహారం, ఆటో కార్మికులకు చేనేతలకు అనేక వర్గాల వారికి సంక్షేమ పథకాలను అందిస్తూ ముందుకెళ్లడం జరిగిందన్నారు. ప్రజల ఆశీస్సులతో 2024లో కూడా మన రాష్ట్రానికి సీఎంగా మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకుందామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ అధ్యక్షులు బి.దేవా, మున్సిపల్ చైర్‌పర్సన్ బోయశాంత, వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ మధుసూదన్, పట్టణ గౌరవాధ్యక్షులు చంద్రకాంత్‌రెడ్డి, జమీల్, షఫీ, మహేష్, ప్రసాద్, రాజేంద్రప్రసాద్, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, మదన్, ఫయాజ్, సురేష్, లాల్‌బాషా, యేసోబు, తాయన్న, డైరెక్టర్‌లు అమాద్‌బాషా, మంజుల, రేణుక, కౌన్సిలర్, వరలక్ష్మి, శ్రీలక్ష్మి, రామలింగేశ్వర్, రైల్వే ఈరన్న, దానం కామాక్షి, తిమ్మప్ప, ఈరన్న, శీన, నాగరాజు, గిడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌యులో స్పాట్ అడ్మిషన్స్ ప్రక్రియ

**కర్నూలు విద్య, డిసెంబరు 29, ప్రభాతవార్త:** రాయలసీమ విశ్వవిద్యాలయంలో ఎపిపీజిసెట్-2022 అడ్మిషన్స్‌కు సంబంధించి స్పాట్ అడ్మిషన్స్ జనవరి 4వ తేది 2023న నిర్వహిస్తున్నామని వర్సిటి రిజిస్ట్రార్ ఆచార్య మధుసూదన్‌వర్మ తెలిపారు. ఏపీపీజి సెట్ 2022 నందు ఉత్తీర్ణులైన వారి యొక్క ఒరిజినల్ ధృవీకరణ పత్రాలతో పాటు ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్, ఒరిజినల్ కాపీలు, అడ్మిషన్‌కు హాజరవ్వాలని జనవరి 4 2023న ఉదయం 10 గంటల నుండి 1 గంటలోపు రిపోర్టు చేయాలని, స్పాట్ అడ్మిషన్స్ ద్వారా ప్రవేశం పొందిన విద్యార్థులకు ఎలాంటి ఫీజులు, (జగనన్న వసతి దీవెన, విద్యాదీవెన, స్కాలర్ షిప్స్) అర్హులు కారని అడ్మిషన్ మాత్రమే పొందగలరని, అడ్మిషన్ పొందిన విద్యార్థులు వెంటనే పీజు చెల్లించాలని, అభ్యర్థులు రెండు జతల జిరాక్స్, అధార్‌కార్డు ఫోటోతో కూడిన ఒరిజినల్ సర్టిఫికెట్‌తో పాటు రాయలసీమ విశ్వవిద్యాలయం రసాయనశాస్త్ర విభాగము డైరెక్టరు అఫ్ అడ్మిషన్స్ అఫీసు నందు అడ్మిషన్స్ కొరకు సంప్రదించాలని తెలిపారు. పూర్తి వివరాలకు అడ్మిషన్ ఖాళీలు, వివరాలు ఫీజకు సంబంధించిన విశ్వవిద్యాలయ అధికారిక వెబ్‌సైట్‌ను డబ్ల్యుడబ్ల్యు.ఆర్‌యుకె.ఎసి.ఉయ చూడాలని రిజిస్ట్రార్ తెలిపారు.

## డ్రగ్స్ మాయలో పడి దేవుడిచ్చిన మేదాశక్తిని కోల్పోకంవడి

**కోవెలకుంట్ల,డిశంబరు 29,ప్రభాతవార్త :** నేటి సమాజములో డ్రగ్స్ ఎక్కడ చూసిన విలయతాండవము అడుతున్నదని విద్యార్థులు దాని మాయలో పడి దేవుడిచ్చిన మేదాశక్తిని కోల్పోవద్దని సెబ్ సిఐ యం.శ్రీనివాసులు చెప్పారు. గురువారము స్థానిక బొమ్మిడాల ప్రభుత్వం డిగ్రీ కాలేజిలో డ్రగ్స్‌పై విద్యార్థులకు సెబ్ సిఐ యం.శ్రీనివాసులు అవగాహణ సదిస్సు నిర్వహించారు. ఈసందర్భముగా ఆయన మాట్లాడుతు ప్రస్తుతము ఎక్కడ చూసిన పాన్, గుట్కా, గంజాయి లాంటి మారక ద్రవ్యాలు లబిస్తున్నాయని చెప్పారు. విద్యార్థులు వాటికి అలవాటు పడితే మీ జీవితాలో అదోగతి పాలు అవుతాయని చెప్పారు. ముఖ్యంగా విద్యార్థి దశలో వాటికి దూరంగా ఉండాలని చెప్పారు. వాటి జోలికి పోతే మీ చదువు ఏమౌతుందో తెలియదని చెప్పారు. ఈకార్యక్రమంలో అద్యాపకులు పాల్గొన్నారు.



## పోలీసు స్టేషన్ ముంగిట ఆత్మహత్య



**కోవెలకుంట్ల,డిశంబరు 29,ప్రభాతవార్త :** అవును వాళ్లు ఇష్టపడ్డారు. అటుతర్వాత వివాహాము చేసుకున్నారు. అయితే ఇష్టము మూడు నాళ్ల ముచ్చటగా మారడముతో కాళ్లపారాణి అరక ముందే ఇష్టము అయిష్టముగా మారడముతో వేదింపు మొదలు కావడముతో భరించ లేక ఏకంగా పోలీసు స్టేషన్ ముంగిటనే అ ప్రేమికురాలు అత్మహత్య యత్నినము చేసుకున్నసంఘటన కోవెలకుంట్లలో గురువారము చోటు చేసుకుంది. వివరాలోకి వెళ్లితే కోవెలకుంట్ల పట్టణానికి చెందిన మైత్రి, గుంజలపాడు చెందిన నరసింహుడు ఒకరి నొకరు గాఢంగా ప్రేమించుకున్నారు. దీనితో అవును వాళ్లిద్దరు ఇష్టపడ్డారు కనుక వారికి వివాహము చేశారు. అందరిలాగనే మైత్రి కోటి ఆశలతో మెట్టినింట అడుగు పెట్టింది. అయితే ప్రేమ వివాహాలు చాలా కాలం నిలువను అనే దానికి వీరి జంటనే నిదర్శణముగా మారి నీవు లేనిదే నేను లేను అన్న ప్రియుడు నరసింహుడు ఇష్మటు కాస్త మూడు నాళ్లకే అయిష్టముగా మారడముతో మైత్రిని వేదించడము మొదలు పెట్టాడు. భర్తకు తోడు కుటుంబ సభ్యుల వేదింపులు కూడా తోడు కావడముతో మైత్రి పోలీసులను అశ్రయించింది. అక్కడ కూడా కాస్త నిర్లక్ష్యానికి గురి కావడముతో వెంట తెచ్చుకున్న వాస్‌మోల్ స్టేషన్ ఎదుటను త్రాగింది. దీనితో అమెను హుటా హుటి ప్రభుత్వం అసుపత్రికి తరలించారు. దీనితో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ప్రస్తుతముమైత్రి అసుపత్రిలో చికిత్స పందుతున్నది.

## కందుకూరి ఘటన దురదృష్టకరం



**నంద్యాల, డిసెంబరు 29, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు సభలకు హాజరై ప్రమాదవశాత్తు మరణించిన టిడిపి కార్యకర్తల కుటుంబాలకు చంద్రబాబు నాయుడు అదుకుంటారని నంద్యాల టిడిపి రాష్ట్ర కార్యదర్శి జిల్లెల శ్రీరాములు, మహిళా అర్గనైజింగ్ సెక్రెటరీ జైనాబి, ఎస్సీ సెల్ రాష్ట్ర అధకార ప్రతినిధి మద్దికెర కైలాస్ పట్టణ అధ్యక్షులు మణియార్ ఖలీల్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాబువలిలు పేర్కొన్నారు. గురువారం మాజీ ఎమెమ్మెల్యే భూమా పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మరణించిన కార్యకర్తలకు సంతాపం తెలిపారు. వారు మాట్లాడుతూ చంద్రబాబు సభకు అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో రావడంతో వచ్చిన వారు ప్రాంగణ సమీపంలో రేకులషెడ్‌పై ఎక్కడం అదికూలిపోయి ఊపిరాడక ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ప్రమాదవశాత్తు జరిగిన ఈ సంఘటనకు ఇరుకురోడ్లలో సమావేశం నిర్వహించినట్లు కొందరు ప్రచారం చేయడం ఘటనపై రాజకీయం చేయడం తగదన్నారు. బాధిత కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని టిడిపి నేతలు ప్రకటించారు. ఈసంఘటనపై రాజకీయాలు చేయడం తగదని వారు పేర్కొన్నారు. నెల్లూరు జిల్లాలో కందుకూరు సమావేశానికి కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు అత్యదికంగా తరలిరావడం సంతోషకరమైనప్పటికి ఈసంఘటన జరగడం దురదృష్టకరమన్నారు. సమావేశంలో టిడిపి పార్టీ నాయకులు ఉప్పరి సురేష్, శేఖర్, పర్వేజ్, హరి, జాకీర్, అమీర్, బాబాఫకృద్దీన్, నాగేశ్వర్‌రావుగౌడ్, జియా, మస్తాన్‌బాబా, బాలు, సోమన్న, నబీరసూల్, నసీరా, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.